రవమునకు గాఢనిద్రను బొందుచున్న సింగము లదరి బెదరి గుహలను గదలి భయము
చేత నరణ్యమందు చిందరవందరగా పరుగెత్తుచున్నవి. వీరరసము కూరులయందు
ప్రకాశింపుచున్నదే కాని దమ యాజ్ఞలను మన్నించు వారి విషయమున నదికరుణా
రసముగా మారకుండునా? రౌద్రాకారము దాల్చిన దేవరవారి మొగమును జూచుట
చేత దేవతలైనను భయపడుచున్నారు. కిమ్మక మాని రక్షింతురు గాక.'' అని వేడు
చుండగా సుధర్మమోహన సార్వభౌముడు కోపము నాపలేక, "ఓరీ, పరమ
పాతకా! కొంచెము సేపు తాళుము. అన్యాయము చేసే చక్కబెట్టుచున్నాను."
అని కన్నులెఱ్ఱజేసి నగరు కదలునట్లుగా సింహనాదము చేయుచు, నిన్నిప్పుడె
చంపుచున్నాను చూడుము, అని కృపాణమును ఝళిపించగానే మదనమోహనుడు
మాట్లాడ నేరక సింహముచేత జిక్కిన చిట్టెలుకవలె గడగడలాడుచుండెను. ఈ
నాదమును యాలకించి కోటయందు వాసముచేయుచున్న వారందఱు త్రొక్కట
పడుచుండిరి. మంత్రిపుంగవుడ నేమియు దోచక వడివడిగా భవనమునందు ప్రవేశించి
చెక్కిన బొమ్మవలె గోడనంటి పెదవులు గదల్ప నేరక నిలువబడియున్న మదన
మోహనుని జూచి, రాజేంద్రుని యట్టహాసమునకు భయకంపిత గాత్రుడై "అక్కటా,
నే డేమి దుర్దినముగా నున్నది. మదనమోహనునిచే గలిగిన తీవ్రకోపము మనలను
జంపునట్లున్నది. రాజులు సహజముగా దమ పరాక్రమమును యెల్లప్పుడు చూపు
చున్నారు గాని కొంచెమైనను ముందు వెనుక నాలోచింపరు. కాబట్టి యిప్పుడు
నే నేమి చేయవలయునో నాకే తోచకున్నది. అయినను రాకొమరుని బ్రతికించుట
నే నిప్పుడు జేయ నుద్దేశించుకొనిన గార్యములలో మొదటిదిగా గనబడుచున్నది.''
అని ధీరుడై రాకొమరుని దన వెనుక నుంచుకొని యతని యెదుట నిలచి రాజోత్తము
యుని, దన మనోభిప్రాయమును ఎఱుకసేయ నుద్దేశించుచుండగా, ఱేడు, మంత్రి
పుంగవుని జూచి "సుబుద్ధీ, మదనమోహనుని కారాగృహవాసము తప్పించినందుకు
ఫలితమును ఇపుడు జూడుము. వాని విషయమై నీవెందు కష్టపడుచున్నావు.
వాని పుత మార్చివేయుటకు నాకృపాణ మెదురుజూచుచున్నది. వానిని విడచి
పెట్టుము." అనిన మాటలను మంత్రిపుంగవుడు విని, "సార్వభౌమా, రాకొమరుని
మాఱుగా శిక్షలను పొందుటకై భృత్యుడీసమయమున నుత్తరపాటులో దేవరవారి
దర్శనము చేయవచ్చినాడు. దేవరవారి తీవ్ర కోపానలమునకు త్వరితముగా బలి
నివ్వండి." అని విన్నవింపగా, సుబుద్ధీ, రాకొమరుని మాఱుగా నీవెందు శిక్ష
మును విడచిపెట్టుటకు శిక్షపడుచున్నావు. ప్రాణమున్న నీ శరీరభారముగా

దోచుచున్నదా? నీవే చచ్చిపోయినప్పుడు నేనుమాత్రము బ్రతికియుండగలనా? ఎందుకీవ్యర్థపు మాటలను పలుకుచున్నావు. మదనమోహనుని విడచిపెట్టుము.” అని రెండవకూరి పలుకగానే మంత్రిపుంగవుడు “రాజశిఖామణీ, పుత్రుడు లేనప్పుడు మనమే గదా సంకటములను పొందినాము. తల్లిదండ్రులే తమ పుత్రులను ప్రేమింపక నిషేధించినపక్షమున కడమవా రెవ్వరు ప్రేమింప జూచుచున్నారు. పట్టపుదేవిగారీమాట వినిన తక్షణమే ప్రాణములను విడచిపెట్టకుండునా? అప్పుడు తీరని దుఃఖము మనలనే గదా బాధించుచున్నది. మనవలన గలిగిన దుఃఖహేతువులను విషయములచేత మన మెంత తత్తరపాటు పొందుచున్నామో దేవరవారే యోచించి చూడండి” అని సంపలకు, రేడు, “మంచిది, నీవు చెప్పిన మాటనే వాస్తవముగా దలంచుచున్నాను. మనము వద్దని చెప్పిన పనులను చేయ దలపెట్టి తాను పట్టిన పట్టునే సాధింప బూనిన యీమూర్ఖుని శిక్షింపక విడచిపెట్టవచ్చునా? నీకిది మంచివిషయమని దోచుచున్నదా? మన మిదివఱకు వీని వివాహమునకెంతో ప్రయాసపడి రప్పించిన బటముల నన్నిటిని నిర్లక్ష్యముగా బారవేసి పటములను జూచి వరించుట శాస్త్రసిద్ధము కాదనియు, పటములను జూచుటచేత రూపములను గాని గుణములనుగాని నిర్ణయించుట నసాధ్యమనియు మొదలైన వితండవాదములను జేసి మన మెంతో వద్దని బోధించుచున్న మదనమంజరినే తప్ప నితరులను బెండ్లి యాడనని మూర్ఖపట్టుపట్టి మనలను బీడించుచున్న వీని నేమి చేయవలసినదో నీవే చెప్పుము. ఈమూర్ఖుని జంపుటచేతనే మన కష్టములు తీఱుచున్నవని నాకు దోచుచున్నది.” అని జెప్పిన విని మంత్రిపుంగవుడు “మహాప్రభూ, దేవరవారి కోపానలము మదనమోహనుని ధైర్యలక్ష్మిని తప్పక కాల్చివేయుచున్నది. కాబట్టి కొమరుని విషయమై గొంత శాంతి వహించి దాసుని మనవి చిత్తగింపుండి. మదనమోహనుడు దేవరవారికి విశదము చేసిన విషయములలో దేవరవారే యోచించినపక్షమున నొకటైనను నిందితము కాదని తోచుచున్నది. ఈవిషయమై దాసుని మన్నింప వలెను. మనకు విజయసేనుడు శత్రుడని మదనమంజరిని కూడ దనుచున్నాము గాని శత్రుడే కానిపక్షమున నాతని కొమరితను మదనమోహనునకు బెండ్లి చేయుటకు సమ్మతింపకుందురా? మనకు బ్రతికూలమైనందు వలననే గదా మదనమోహనునకు సంకటము కలుగుచున్నది. తమ రాజ్యమును గోలుపోయిన శత్రురాజు లెవ్వరీవిధముగా ననవరతము శాంతచిత్తులై ఘోరములయందు కాపురము చేయ గలిగినారు. ఈవిషయము నాలోచించి చూడగా మనకు విజయసేనుడు మిత్రుడే కాని శత్రుడు

కాదన్న మాట నిశ్చయముగా బోధపడుచున్నది. విజయకేతుడు విక్రముడుగా నున్నపుడు శానొక ప్రభువే గనుక నాతని కొమరితను మదనమోహనునకు పెండ్లి చేయుటచేత మన కగౌరవము సిద్ధించుచున్నదా? ఈవిషయమును గురించి సామంతరాజు లాక్షేపణ చేయుదు రన్నయెడల వారివారికి కలుగుచున్నను మదనమోహనుని క్షేమమును గోరుట మనకు ముఖ్యకర్తవ్యము. మదనమోహనుని యానందసాగరమే గదా మనలను జుట్టుకొని సంతతము నోలలాడించుచుండును. ఏకార్యములకైనను గాని కారణము లేక గౌరవాగౌరవములు గలుగవు. అను ప్రాయమునకంటె నల్పవిషయములకును కారణములే యాధారములైయున్నవి. మన దేహమును కారణశరీర మగుటవలన మనము చేసెడి విషయము లన్నియు గారణములు కలవిగా నున్నవి. సర్వపదార్థ సంచయములకు హేతుభూతమైన కారణములగతి నెఱిగి చేయబడుచున్న విషయములన్నియు నింద్యానింద్యములై కాని, అల్పసుఖములైకాని, యమితదుఃఖములైకాని, యమితసుఖములైకాని, అల్పదుఃఖములైకాని మాత్రి కారణమున్న మాత్రమునకు మాఱుగా మంచిచెడ్డలని లోకమునందు వెలయుచున్నవి. ఎంచిచూడగా నన్నియు గారణములే కావా? ఒకొక్క కారణము నొకొక్క విషయమును, యొకొక్క విషయము నొకొక్క కారణమును యగుచున్నవి. కారణమే విషయమును, విషయమే కారణముగా నున్నది. కారణమునకంటె మూలమేదియు గనబడదు. సర్వమును దానిపోలిక గాక నితరముగా నున్నదా? దానినే మాయయనియు జెప్పవచ్చును. మాయా రూపకమైన కారణసముద్రమునందు జిక్కుకొని మన మీప్రకారముగా లేనిపోని వెతలను బొందుటకు గర్తలమై శ్రమపడుచున్నాము గాని మాయను విజృంభించి దానియందు దిమిడియున్న వివేకమును భేదించి మాయకు లోబడక దాని నంటియున్న వివేకమును సాధించి చీకటిండ్లయందు గూర్చున్నను తేజోమయమై ప్రకాశింప జాలు నంతటి శక్తిని గలిగింపకుండునా? ఆత్మజ్ఞానము ననుసరించిన తేజోవంతు లెందఱు దిగంబరులై సంచరించుచున్నారు కారు. వారికి గౌరవము నగౌరవమును సమానములుకావా? వారిని గుఱించి తప్పు లెన్నినవారే గదా ముప్పు గొనవలసినది. కాబట్టి మదనమోహనునకు మదనమంజరిని పెండ్లిచేయుట శ్రేయ మగుచున్న దనుట నిశ్చయమని నాకు దోచుచున్నది.'' ఈ మాటలను విని సుధర్మమోహన పార్శ్వ భాముడు ''ఔను, మంత్రి చెప్పిన వాక్యముల నవశ్యముగా పాటింపవలసినదే? శుభమునకో, నశుభమునకో గాని బ్రాహ్మణోక్తములే వలదనిన పటమును దెచ్చి

తప్పదు, తదానుపూర్వముగా నేమలు పయుశాలించున్నట్లు కనబడుచున్న ప్పుడుశు మదనమోహనునకు బాధింపునట్లుగా నీ కెందుకు గార్యమును నిర్వహింపవలసినది. అని దృఢముగా నిశ్చయించుకొని "సుబుద్ధీ, నీవు కోరినట్లు మదనమోహనునకు మదనమంజరితో వివాహమును చేయుటకు సమ్మతింపుచున్నాను. చెడుకార్యములను జక్కబెట్టుటయందు నిపుణత గల నీ చాతుర్యతనము యిటువంటిదని నేను వర్ణింపగలనా? రాత్రి ప్రొద్దు విస్తరించుచున్నందున నిద్రాదేవి కన్నుల వాలోపించి తాండవమాడుచు శయ్యను జేర రమ్మని పిలుచుచున్నది." అని పలికిన మంత్రి పుంగవుడు భాగ్యుని నిలుచుండెను. మదనమోహనుడు తన కోరికను దుద ముట్టించిన మంత్రివరుని నంతరంగమున బొగడుచు దండ్రికి దండము పెట్టి యొక పైపున నిలుచుండెను. అప్పుడు పుడమి ఱేడు మంత్రివరుని గౌగలించుకొని, కొమరుని మూర్ధ్ని జెట్టుకొని, "కుమారుడా, నీకోరిక తీరినది గదా? నీజిట్టతనమును జూచుటకే నింతకాలమును సాధించుచుంటిమి. నీపట్టుదల నాకు మిక్కిలి సంతోషమును గలిగింపుచున్నది. మదనమంజరినే దప్పక పెండ్లిజేయుచున్నాను. ఆబాలికను గూడి యష్టైశ్వర్యముల ననుభవించుచు నీనామము లోకమునందు ప్రకాశించునట్లు రాజ్యమును బాలించుచు జిరాయురోన్నతుడవై సుఖించుము." అని యాశీర్వదించిన, మంత్రిపుంగవుండును శలవుగైకొని తన సదనము చేరెను.

మదనమోహనుని వివాహము.

అంతట సుధర్మమోహనసార్వభౌముడు కొమరు నచ్చటనే విడచి యంతఃపురమునకుబోయి తనపత్నింజేరి జరిగిన వృత్తాంతమంతయును దెలుపగా నామెయును మదనమోహనున కనుకూలదాంపత్యము చేకూరినందుకు నాథునకు బ్రణామములుచేసి శుభముహూర్తము నిశ్చయింపుడని విన్నవింపుచుండునంత దెల్లవారుసమయముకాగా సార్వభౌముడు పడకటింటిని విడచి కాలోచిత కృత్యములను దీర్చుకొని దైవమును బ్రార్థించుచు సభాసదనమును జేరెను. సుధర్మమోహనసార్వభౌముడు చేరు నప్పటికే మంత్రివరుడు రాచకార్యములను జక్కబెట్టుచు సింహాసనాసీనుడై నిందు కొలువున్న రేనిని నతిభక్తితో పూజించి, "రాజేంద్రా, దాసుని కేమి సెలవిచ్చుచున్నారు. చేయుటకు సిద్ధముగానున్నాను" అని విన్నవించెను. అప్పుడు, ఱేడు, "ఓయీ, రాచకార్యములను త్వరగా ముగింపుము. తక్కిన కార్యములను మన గురువులవారి వలన నిర్వహింపబడుచున్నవి." అని చెప్పగా మంత్రి పుంగవుడు,

"రాజోత్తమా, అన్ని కార్యములును దానునివలననే ముగింపబడినవి. చారులను గూడి గురువుల వా రాస్థానమునకు విజయము చేయవచ్చుచున్నారు చూడుడు." ఈ మాటలను విని రేడు, మంత్రివరునిచేతల కెంతయు సంతసించుచు పరివారము తోగూడ నెదురుగా బోయి తీసికొనివచ్చి యతిభక్తితో బూజించి సింహాసనా సీనునిగా జేసి కొమరుని వృత్తాంతము నంతయు సాంగముగా వివరించెను. అప్పుడు గురువరుండు చాల హర్షించి "రాజేశ్వరా, వలదని చెప్పినను కోసలేశ్వరునితో వైరమును సాధించిన నీ కాతనితో సంబంధ మెట్లు గలిగినది. నాకు మిక్కిలి యాశ్చర్యమును గలిగింపుచున్నది. ఈ వృత్తాంతము నంతయు బూర్ణముగా నెరింగింపుము." అనిన గురుని మాటలను విని సుధర్మమోహనసార్వభౌము డేమియు జెప్పనేరక "గురువర్యా, తా మెఱుగని విషయ మేమున్నది. శుభలేఖలను పంపుట చేతనే సంబంధము యనుకూలపడుచున్నది, గాని విజయసేనునితో నీవిషయమును గూర్చి యిదివరకు నేవిధమైన ప్రసంగమును జరుగలేదు." అని విన్నవింపగానే, గురువరుడు "రాజేంద్రా, మంచిమాటలనే చెప్పినావు. విరోధముగానున్న మీ రిద్దరును స్నేహభావమున గలసికొనకయే నీవు చెప్పిన పనిని యేవిధముగా నిర్వ హింపవచ్చును పరివారముతో విజయసేను నిచ్చటకు రప్పించుము. అనిన మంచి దని ఒప్పుకొని మంత్రివరుని పిలిచి "సుబుద్ధీ, గురువులవారు చెప్పుచున్న మాటను విన్నావుకదా ? కాబట్టి విజయసేనుని ద్వరగా రప్పింపుము" అని చెప్పెను. మంత్రిపుంగవుం డామాటలను విన్నతోడనే, విజయసేన మహారాజుని సభకు బిలిచి కొనిరండని చారులను బంపించెను. విజయసేనుడు చారులవలన నవంతి రేని పలు కులను విని "నేడేమి విస్మయముగా నున్నది. పదునాఱువత్సరములనుండి శాపుర మున్న నన్నొకనాడైనను బిలువని సుధర్మమోహనసార్వభౌమునకు నావలన నేమి ప్రయోజనమున్నదో దెలిసికొనజాలకున్నాను." అని పత్నిని బిలిచి "హేమవతీ, ఏకారణముచేతనోగాని సుధర్మమోహనుడు దన క్షేమ సమాచారమును దెలియ జేయుచు, నన్ను సభకు విజయముచేయవలసినదని మిక్కిలి వినయముతో వర్త మానము పంపించినందున నాకు మిక్కిలి సందేహముగా నున్నది. మదనమోహనుని వివాహ విషయమో, లేక మఱి యేవిషయమో నాకు దెలిసినదికాదు. రాజే పిలిచి నప్పుడు మనము యుపేక్షించినచో మనకును సుధర్మమోహనసార్వభౌమునకును దప్పక గౌరవహాని గలుగుటకు సందేహము లేదు. మన రాజ్యమును విడచి తన రాష్ట్రమునందు గాపురముండుటచేత నాతని యాజ్ఞలను మన్నించి రావలసినదనియే

నాకు తోచుచున్నది. ఈ విషయమునుగురించి నీ కేవిధముగా బాధపడుచున్నదో నాకు దెలియజేయుము.'' అనిన, హేమవతి, ''నాథా, మంచి విషయమునుగురించి గాని చెడ్డవిషయమునుగురించిగాని, మఱి యేవిషయమునుగురించిగాని, చిన్నలు గాని, పెద్దలుగాని, మనలను మన్నించుటకో, నిరాకరించుటకో, గౌరవించుటకో, నగౌరవించుటకో, భూషించుటకో, దూషించుటకో, పెద్దలనుగా జేయుటకో, చిన్నలనుగా జేయుటకో, సభకు విజయము చేయవలసినదని తామై కోరినప్పుడు మనకు గలిగిన మానావమానములను, గౌరవా గౌరవములును, దూషణ భూషణ ములును, చిన్న పెద్దతనములును, మన కెంతమాత్రమును సంబంధించక నప్పటి గౌరవా గౌరవ చిహ్నములై యా సభాధ్యక్షునే బొందుచున్నందున దా మిపుడు సుధర్మమోహన జనపాలుని సముఖమునకు బోవుటచేత నేమి కొఱత గలుగు చున్నది. ఎంతో ప్రేమతో పిలువ బంపించిన సుధర్మమోహనసార్వభౌమునకు మనల నగౌరవపఱచుటచేత కీర్తి గలుగుచున్నదా? కాబట్టి దామెందుకు నభ్యం తరపడుచున్నారు.'' అని విన్నవించుకొనిన నన మానిని మాటలను విన్నతోడనే, ''కోమలీ, నీ నేర్పరితనము నాకెంతో యానందమును గలిగించుటయేగాక శుభ సూచకముగా గనబడుచున్నది. జాలి బొందించుచున్న మదన మంజరినిగురించి జాగ్రతగా నుండుము. ఇప్పుడేబోయి వచ్చుచున్నాను.'' అని చెప్పి చారులు వెంట రాగ నతి త్వరితముగా సభామందిరమునకు బోవుచుండెను. విజయసేనుడు చారు లనుగూడి వచ్చుచుండుట సుధర్మ మోహన సార్వభౌముడు చూచి కుతూహల ములో దన పరివారమును దీసికొని యెదురుగా బోయి విజయసేనుని కౌగలించు కొని ''విశ్వేశ్వరా, ధూర్తతనముచేత మిము జిక్కులకెరగా జేసిన నాటి కోపము గోరంతగాని మనమున నుంచక మన్నింప వేడుచున్నాను.'' అని దీనాలాపము లతో నాతని సమ్మతిపఱచుచు సపరివారముతో దీసికొనివచ్చి యుచితాసనమున గూర్చుండబెట్టి యత్యాదరముతో క్షేమలాభములను విచారించుచు సందర్భాను సారముగా రాజ్యమును బాలింపవలె నన్న యుద్దేశమును దెలియ జేసెను. అప్పుడు విజయసేనుడు, గురునకు వందనములు చేసి, ''రాజేంద్రా, నేటికి పదునాఱు వత్సర ములనుండి రాజ్యపాలనమును విడచిపెట్టి మఱల రాజ్యమును బాలింతుననుకు న్నారా? ఈ రాజ్యమును బాలించుటకు మదనమోహనుడు లేడా? నే నిపుడు రాజ్యమును బాలింపనందున నేమైన గష్టములను బొందుచున్నానా? సంతోషము చేత పునఃపూర్వకముగా విడిచినదానివిషయమై నన్నెందుకొఱక నిర్బంధ పెట్టు

చున్నారు. రాజ్యమును బాలించునంత యవసర మిప్పుడు కనబడకున్నది. వెండ్రుకలు నెఱసి, యొళ్లు ఢిగిజెడి వడవడ వడకగా కాటికి గాళ్లు చాచుకొని నేడో రేపో యని యుండగా రాజ్యపాలనమును జేయుటకు మనము గుదురుచున్నదా? తోడివారలు వినిన నవ్వరా? పేరాశచేత నీ నృపాలుడు విడచిపెట్టిన రాజ్యమును మఱల బాలించుచున్నాడని ప్రజలు నిందింపరా? లేదనక గడుపున కొక పిడెచ యన్నమును గట్టుటకు మూరెడు వస్త్రమును యున్న జాలదా? ఈ భూమండలము నంతయు నేకచక్రాధిపత్యమున వహించి పాలించుచున్నను, లోకాలోకము లన్నియుం దిరిగి చిత్రావిచిత్రముల నన్నిటిని గనుగొనినను, రతీదేవిని బోలిన కన్యల బలువురను బెండ్లియాడి మేరలేని యానందమును బొందుచున్నను, కుబేరుడు మన వశమైనను, వెలలేని రత్నాభరణములు దాపిన కనకాభరణములు ధరించుకొన్నను, విశ్వకర్మ నిర్మితమైన భవనముల గాపురమున్నను, కామధేనువును, గల్పవృక్షమును, మన యిండ్లనున్నను, యమృతమే యాహారముగానున్నను యాశాపిశాచము మనను జాని విడచిపెట్టుచున్నదా? ఆశలను విడచిపెట్టినగాని మనుజులకు సుఖము గలుగుచున్నదా? నా రాజ్యాధిపత్యము నెంచి చూడగా బిచ్చగాని వేషమువలె నుండదా? మూన్నాళ్ల ముచ్చటకై యిదివరకే రోసిన యాశల నుపబలముచేత జెడుటకంటె నిప్పుడున్న దానితో దృప్తి బొందుచుండిన భగవంతుడు గాపాడుచుండడా? మదనమోహాను నధిపతిగా జేయుటచేత శ్రేయముగా నుండదా.'' అని పలుకుచున్న విజయసేనుని వాక్యములను సుధర్మమోహాన సార్వభౌముడు విని, ''మహాత్ములగు మీరే యిట్టుల జెప్పట గూడునా? రాజ్యమును బాసిన రాజులెవ్వరు పూర్వము తమ రాజ్యములను మఱల చేకొని పాలించినారుకారు. చాల గష్టపెట్టితినన్న కోపమును బూర్తిగా విడచిపెట్టి నిస్సందేహముగా నా ప్రార్థన నంగీకరింపుడు.'' అనిన మాటలను విని విజయసేనుడు ''తేనెటీగలు శ్రమపడి కూడబెట్టిన తేనెను గవిశరము లేక నీచులపహరించు విధముగా మన జీవితకాలమంతయు బాటుపడి సేకరించిన ధనము పరులపాలుకాగా ప్రాణమును దైవాధీనమగుచున్నది. కన్నులు మూసుకొనిపోగా శరీరము నెండిన చెట్టువలె పంచభూతముల సత్తువలేక క్రిందబడగా రాజ్యము పోవుచున్నదని ప్రాణము లాపుకొనగలమా? కాల మాసన్నమైనప్పుడు మన రాజ్యము పోవుచున్నదని దేవుడు విడుచుచున్నాడా? కాబట్టి తృణప్రాయము స్థిరముకాని రాజ్యమును మఱల బుచ్చుకొని రాజ్యపాలనమందు గలుగు భోగమును యవస్థలను భరింపజాలుదునా? ఈ విషయమును మీరే యోచింపు

చూడుండి." అని చెప్పగా, సుధర్మమోహన సార్వభౌముడు "పార్థివోత్తమా, నిద్రాహారములుగాని, జాగ్రత్తాజాగ్రతలుగాని, అపత్సుఖములుగాని, చావు బుట్టువులుగాని సకలప్రాణులకును సహజమన్నమాట అందఱకు దెలిసిన విషయమే గదా? అందుచేత దమ పనుల నెవ్వరు నిర్వహింపక మానుచున్నారు. చావు గలుగునన్న విచారముచేత నన్నముమ దినక పస్తుపడియుండగలరా? సర్వమును దెలిసిన మీరే రాజ్యపాలనమును నిరాకరించుచుండగా నావంటి మతిహీను డేమి మనవి చేసికొనగలడు." అనిచెప్పగా, అప్పుడు విజయసేనుడు "నరవరేణ్యా, తమ వాక్యములు సత్యములే కాని కడుపు నిండిన తర్వాత నమృతమైనను విషముగా నుండునని దా మెఱుంగరా? సమయమునకు ననుకూలింపని కార్యములను నిర్వహింపుటకు నెవ్వరికి శక్తి కలుగుచున్నది. దూరపుకొండలు నున్నగా గనుపడునట్లు రాజ్యపాలనమునందు భాగ్యము కలుగునన్న యాశచేత రాజ్యమును గ్రహించి మనోచాంచల్యము వలన గలుగుచున్న వికృతి పనులన్న గారణములచేత నందరకు బగవాడనై మానమును బోగొట్టుకొనుటకంటె యీవిధముగానే మసలుచుండుట నాకు మిక్కిలి సుఖము నిచ్చుచున్నది. రాజ్యము లేదన్న విచారము రవంతయైనను లేక సుఖముగా మనుచుండుటచేత నిపుడు రాజ్యపాలన విషయమును గుఱించి చూడగా నాకు దుఃఖమే కలుగుచున్నది." అని చెప్పుచుండు సమయమునందు మంత్రివరుడు చేతులను జోడించి "కోసలేశ్వరా, దమకంటె బండితు లీలోకమున నెవరున్నారు. ఎప్పుడో జరిగిన పూర్వపు కార్యముల నిపుడు మాటిమాటికి హెచ్చరింపుటచేత ముందుకానున్న కార్యములు దప్పక చెడుచున్నవి. మేరువుతో సమానమైన ధైర్యలక్ష్మియును కరగి మంచువలె మాయమగుచున్నది. ధైర్యము నశించిన తర్వాత లోకమునందు మనుట యెటువంటి బలులకైనను గష్టముగా గనబడుటకు సందేహమేమున్నది. కాసు జేయని వారైనను గయ్యమునకు కాలు దువ్వుచున్నారు. అప్పుడు మాత్ర మవమానము కలుగకుండునా? ఈవిషయములన్నియు నెఱిగిన దేవరవారికి దాసు డేమి విశేషముగా వివరింపగలడు. ఇప్పుడు దేవరవారు రాజ్యపాలన మంగీకరింపక తృణీకరించిన పక్షమున దేవరవారైన సుధర్మమోహన సార్వభౌములకు నవమానమే గదా గలుగుచున్నది. కాబట్టి దేవరవారేవిధముగానైనను, రాజ్యమును గ్రహించుట తీఱని విధియని నిశ్చయమగుచున్నది." అని పలుకగా సభలోనున్న వారందఱును మంత్రివాక్యమే యుక్తముగా నున్నవని చెప్ప మొదలుపెట్టిరి. అప్పుడు విజయసేనుడు మంత్రిని

దాది "సుబుద్ధీ, గతించినది గతింపగా లేని దుఃఖము మిక్కిలి గలుగుచున్నది. నీవు చెప్పినట్లే సమ్మతింపనందుచేత సుధర్మమోహనసార్వభౌమునకే గాక ఏకగ్రీవముగా మొఱపెట్టుచున్న సభికులకును, మనకై వేచియున్న గురువర్యునకు దప్పక నసూయత గలుగుచున్నది. కాబట్టి యీని చిత్తానుసారముగా నిపుడు కోసలదేశమును మాత్రము బుచ్చుకొనుటకు నంగీకరింపుచున్నాను గాని నేను దానిని గోరినపుడే యిచ్చుటకు సమ్మతింపుండి." అప్పుడు సుధర్మమోహనసార్వభౌముడు సంతోషముతో నుప్పొంగుచు విజయసేనుని గౌగిలించుకొని "వసుధాధీశా, ఇంకొక్క మనవి సేయుచున్నాను. దానిని చిత్తగించి నామనోరథము నీడేర్చుటకు దమరు గాక నితరులు సమర్థులు కారు." అని చెప్పగా విని విజయసేనుడు "సార్వభౌమా, సామర్థ్యము గలిగిన పని యెట్టిదైనను దప్పక నెరవేర్చుచున్నాను గాని సామర్థ్యమునకు మించిన పనిని జేయ జాలుదునా? దాని నిప్పుడే చెప్పుడని వేడుచున్నాను." ఈసంగతిని వినినతోడనే సుధర్మమోహన సార్వభౌముడు విజయసేనుని గీర్తింపుచు "మానవేశ్వరా, తమ శక్తికిమించినపని యొకటున్నదా? తమ ముద్దుగూతును మదనమోహనునకు బెండ్లి జేయవలెనన్న కోరిక పెక్కు దినములనుండి నన్ను బీడించుచున్నది. తమ కరుణచేత నది నేటికి నెరవేరు భాగ్యము కలుగుగాక నని దేవుని నుతించుచున్నాను." అంతట విజయసేనుడు దిగ్భ్రమ జెంది "అవంతీశా, మీ కోరిక చూడగా చిత్రముగా నున్నది. నవమన్మథాకారుడైన మదనమోహనునకు గురూపిణియైన మదనమంజరిని వివాహము జేయుటకు సమ్మతింపుచున్నారా? ఎందరెందరో రూపమునను విభవమునను మించి ప్రకాశింపుచున్న రాకొమరిత లుండగా మదనమోహనునకు నింపగు నొక్క రాకొమరిత యుండకపోవునా? సామాన్య రూపవిభవములచేత వెలయుచున్న నాకొమరితె నెందుకు గోరుచున్నారు." అని మందలింపగా, సుధర్మమోహనసార్వభౌముడు "పరమపావనా, తమ వాక్యములను వినుటచేత మన మతివ్యాకులతచే పీడింపబడుచున్నది. మదనమంజరిని గొమరితగా బడసిన దమ్ము బొగడుటకు వేయి నాలుకలున్నను దరము గాదు. ఆమె రూపమును బటమునందు జూచినప్పుడే సుగుణనిధిగా దోచుచున్నది. కన్యారత్నములలో శ్రేష్ఠురాలైన మదనమంజరిని బోలిన కన్యారత్నము త్రిజగమునం దెక్కడున్నారు." అని పలికి పటమును గోపలేశ్వరునకు మాత్రము చూపించెను. అప్పు డాపటమును జెప్పిన భూసురు లందఱును తలలు క్రిందికి వంచుకొని దుఃఖపడుచు. గోపలేశ్వరుని క్షమాపణలను గోరుచుండిరి. ఈవిధముగా భయకంపిత

గాత్రుల్లై నిలుచున్న భూసురులను జూచి కోసలేశ్వరుడు బ్రాహ్మణోత్తములారా, మీరుచేసిన కార్యములను గురించి విచారించవలసినంత పనియేమి? మీరీపటమును దెచ్చుటవలననే గదా మదనమోహను డల్లుండగుట సిద్ధించినది. మిమ్ముల నేమని పొగడగలను. పెద్దల యాశీర్వాదమనెడు నిక్షేపముచేత పిన్నలు సులభోపాయముగా మంచిస్థితిని బొందుచున్నారు గదా? ఈవిషయమును గుర్తెరిగిన వారెవ్వరు పెద్దలను నిందించగలరు.'' అని యూరడించెను. బ్రాహ్మణు లీమాటను విని విజయసేనుని శాంతగుణములను గీర్తింపసాగిరి. తరువాత నవంతి రేడు, ''మహాత్మా, మీ చిత్తశుద్ధితో గూడిన వాక్సుధారసము నిస్సందేహముగా నా విచారమునంతయు దలచూపనీక వెల్లగించి పారద్రోలినది. దమ పరిపూర్ణకటాక్షము నన్నానందసాగరమున నోలలాడించుచున్నది.'' అని కీర్తించుచుండగా, గురువరుడు, ''అవంతీశా, కోసలేశ్వరుని గుణగణముల నిప్పుడైనను జూచినావుగదా? కాబట్టి సర్వకాల సర్వావస్థలయందును శాంతచిత్తుడవై యుండుము. సతతము శాంతస్వరూపులై మసలుచున్న వారికి శత్రువులున్నారా? ఒకని శాంతగుణములను గాని, సుశీలత్వమునుగాని చూచుటచేత నోర్వలేనివారు తమంతట తామె హీనగతులకు బాలగుచున్నారు. ఇందుకు సందియము లేదు.'' అని చెప్పి శుభముహూర్తమును నిర్ణయించెను. అప్పుడు సుధర్మమోహనసార్వభౌముడు కొమరునకు బెండ్లిజేయవలెనన్న కోరిక హెచ్చరింపుచుండగా గురువర్యు ననుమతిని గొని తత్క్షణమే వైవాహిక పత్రికలను గోసలేశ్వరునకును గడమ బంధువులకును సామంతరాజులకును బంపించి పట్టణము నలంకరింపుమని మంత్రిపుంగవున కాజ్ఞాపించి తన పరివారముతో నిజభవనము జేరెను.

ఈవార్త విన్నతోడనే పురజనులందఱును మిక్కిలి యట్టహాసముగా పురము నలంకరించిరి. సామంతరాజులందఱును గోసలేశ్వరునితోడి సంబంధమునకు మిక్కిలి విస్మయపడుచు నవంతిపురము జేరి వారివారికి దగిన సత్కారములను బొందుచుండిరి. కోసలేశ్వరుడును గొమరిత భాగ్యమునకు మిక్కిలి యుప్పొంగి దన భవనమును శృంగారించి పదార్థంబులు సిద్ధపఱచ సేవకజనములకు నుత్తరవు చేసెను. మదనమంజరి తన కీసమాచారము తెలిసిన క్షణమే కాంతిహీనమైన తన మేను మెఱుగు బెట్టిన మాణిక్యమువలె ప్రకాశింపుచుండగా నుదయించుచున్న బాలచంద్రునివలె మోమున గళలు తేజరిల్లగా నెంతో నానందముతో నుండెను. ఇచ్చట సమాచార మిట్లుండగా సుధర్మమోహనసార్వభౌముడు మిక్కిలి విభవము

తో దన పరివారమును దీసికొని కోసలేశ్వరుని భవనము చేరుచుండెను. విజయసేనుడు నృత్యగీత్యవాద్య విశేషములు బోవు కొలుపగా సపరివారముతో నెదురుగా బోయి వారి వరదులను గొని తెచ్చి యుచితాసనాసీనులను జేసి కొంతసేపు కుశల ప్రశ్నల నొండొరులు వినోదముగా కాలము గడపి, తర్వాత వధూవరులను బన్నీటి జలకములచేత స్నానము చేయించి శృంగార కట్టుపుట్టముల నలంకరించి పంచ మహావాద్యములు మ్రోయుచుండగా నటవిట గాయకులు పరివేష్టించి తమ తమ విశేష విద్యాప్రభావములచేత నచ్చటి జనులందరిను భ్రమింపుచుండగా నాకాశమునుండి పుష్పులవాన కురిసినట్లు, భూసురాశీర్వాదములతోడను, జయ జయ శబ్దములతోడను దలంబ్రాలు గురియుచుండగా, బుణ్య స్త్రీలు నీరాజనము లిచ్చుచుండగా నా కల్యాణమంటపమందు రతీ మన్మథులవలె ప్రకాశింపుచున్న మదనమంజరి మదన మోహనులకు విద్యుక్తముగా వివాహము చేసిరి. ఆ సమయము నందు యవంతి రేడు బ్రాహ్మణులకు భూరి సహితముగా మాన్యములను, కనకాంబరములను, దారబోసెను. సామంత రాజులను మణిమయాది కానుకలచే భూషించెను. సేవకా జనములను గౌరవించెను. పుణ్యాంగనలకు నపరిమితముగా వస్త్రములు మొదలగునవి యొసంగెను. పండితులను సన్మానించెను. కోసలేశ్వరుడును యాప్రకారమే చేసి సురలచే పరివేష్టింపబడి నిండు కొలువున్న దేవేంద్రునివలెను, తేజోమయమున దినకరునివలెను, పాలనమున హరిశ్చంద్రునివలెను, పలుకుల సుధాకరునితోడను బోలిన సుధర్మమోహనసార్వభౌముని జూచి ప్రియవాక్యములాడుచు పూర్వము వరమిచ్చినట్లు తన రాజ్యమును కూతునకు ధారబోసి యల్లుని బట్టాభిషిక్తునిగా జేయవలయునని ప్రార్థించెను. అప్పుడు సుధర్మమోహనసార్వభౌముడు కోసలేశ్వరుని సుశీలత్వమును కొనియాడుచు, "కోసలేశ్వరా, ఈ భూమండల మంతయు బాలించువారెవ్వరు. ఇది యంతయు మీ భాగ్యమేగదా? కోసలి దేశమును తమరే పాలింతురు గాక యని ప్రార్థించుచున్నాను." ఈ మాటలను విని, విజయసేనుడు యులికిపడి, "రాజేంద్రా, అల్ప భోగములకు బుట్టినిల్లైన రాజ్య సంపదనుగురించి మునుపే విన్నవించుకున్నాను కావా? ఈ విషయమును గురించి మళ్ళిమళ్ళి నన్నెందుకు నిర్బంధపెట్టుచున్నారు. అవంతి దేశమునకు బట్టము గట్టునపుడు కోసలిదేశమునకు మాత్రము మదన మోహనుని బట్టాభిషిక్తునిగా జేయగూడదా?" అని దృఢముగా విన్నవింపుచున్న నతని చిత్తమును త్రిప్పజాలక సుధర్మమోహనసార్వభౌముడు చింతించుచుండెను. చుట్టు మూగి వేడు

కలు చూచుచున్న జనులందఱు నిశ్చేష్టితులై నిలుచుండిరి. అప్పుడు మంత్రివరుడు సుధర్మమోహనసార్వభౌముని జూచి "జననాయకా, కోసలేశ్వరుని కోరిక దీర్పక నిప్పుడు చింతించుట తగునా? దేవరవారే చింతించునప్పుడు తన కోరిక తీఱనందు చేత కోసలేశ్వరుడు మాత్రము దుఃఖింపకుండునా? అప్పుడు మన యుత్సాహమునకు భంగము కలుగకుండునా? కాబట్టి దేవరవారనావశ్యముగా చింతించుటచేత ముందు కానున్న కార్యములకు నవర్థము సూచించుచున్నది. తాను కోరినట్లు రాజ్యమును మన మాతని వశము చేయుటయే మనపనిగాక దాని నతడితరుల కెవ్వరికైనను దార బోసికొనిన మనకేమి? రాజ్య పరిపాలనమునందు లేశమైన నిచ్ఛలేక తన రాజ్యమును కొమరితకు దారబోసి యల్లునకు బట్టముగట్ట నిశ్చయించుకొన్నందున నాకార్యము మూర్ధాభిషిక్తులగు దేవరవారికలన నెఱవేరిన శ్రేయముగా నుండునని తన మనోగతము నెఱింగించుటచేత నవశ్యముగా కోసలేశ్వరుని ప్రార్థనల నంగీకరింప వలసినదే? మదనమోహనుడు కోసలాధిపతియగుట దేవరవారికి సంతోషమేగదా? దేవరవారన్న నొక్క దేశమును పాలించుచున్నారుగాని కొమరుడు రెండు దేశముల కధిపతిగా బోవుట చూడగా నదృష్ట దేవతయొక్క పరిపూర్ణకటాక్షమే కారణముగా నున్నది." అని విన్నవింపగా జనులందఱును భళిభళియని యానంద బాష్పములు రాల్చుచు మంత్రివరుని వాక్యముతే యుక్తముగా నున్నదని ఏకగ్రీవముగా నొక్కిపెట్టుచుండిరి. సుధర్మమోహనసార్వభౌముడును దీర్ఘాలోచనము చేసి కోసలేశ్వరుని కోరిక తీఱునట్లు కోసలిరాజ్యమును కోడలికి దారబోసెను. అప్పుడు కోసలాధీశ్వరుడు యపారమైన సంతోషముచేత నుప్పొంగుచు చిరకాలము నుండి తన్నాశ్రయించుకొని శాఖావృతమై దన శరీరమంతయు నిండుకొని తన్ను చీకాకు బఱచుచున్న చింత యనెడు వృక్షమును వ్రేళ్లతో పెఱికి యానంద సాగరమున బడవేసి తన కోరికల నీడేర్చిన భగవంతుని కృపావిశేషమును నిర్మల చిత్తములో సర్వకాల సర్వావస్థలయందును కీర్తించుచుండెను.

హేమవతి మదనమంజరికి హితోపదేశము చేయుట.

ఈప్రకారముగా సుధర్మమోహనసార్వభౌముడు మదనమోహనునకు బరిణయముచేసి కోసలేశ్వరుడు ధన్యుడగునట్లు కోడలికి రాజ్యమును దారబోసి నగరు చేరుటకు ప్రయాణసన్నాహుడుకాగా, మదనమంజరి యావృత్తాంతమంతయు దల్లికి దెలిపి దండముబెట్టి కన్నీటిధారలు గార్చుచు నిలుచున్న కొమరితను గౌగలించుకొని, "బిడ్డా నీకిప్పుడేమి కొఱత కలిగినది. రోదన మెందుకు జేయుచున్నావు.

అష్టపదులు లేక కాలము పుట్టినింట్ల గాపురము సేయుచున్నారు. యౌవనము వచ్చి
నతర్వాత తమప్రాణేశ్వరులతో గూడి కొంతకాలముండి యత్తవారింట నడు
పుటనియ్యు, గడుమ్రటు నవశ్యకమనియు నీ వెఱుంగవా. నీ ప్రియసఖురాండ్
త్రివు డెందరు తమ తమ యత్తవారిండ్లు చేరి కాపురము చేయుచున్నారు. కాని
నీవలెనే వారును శోధనము చేసినారా. జననీ జనకుల యానతిమీరక యమందా
నందముతో తమ వల్లభులగూడి పోవుచుండుటజూచి నీకేకదా వారివారికి దగిన
బహుమతుల నిచ్చి పంపితివి, అని బుజ్జగించి ధైర్యముచెప్పి "మదనమంజరీ, నీ
జన్మము మిక్కిలి పావనమైనది. సకలజనులు పొగడుచుండగా మదనమోహనుక
కిల్లాలవైనావు. నిన్ను గన్నందుకు మేమును కృతార్థులమైనాము. అయినను పట్టపు
రాణివైతి నని గర్వించెదవు సుమీ. జాగ్రతగలిగి మసలుచు నీజీవితకాలము దెట్టి
లోపమును రానీక పుట్టినింటికి నత్తవారింటికిగూడ కీర్తి దెచ్చుటకు సర్వకాలములా
వస్థలయందును ప్రయత్నింపుము. ఎన్నికష్టములను పొందినను సత్యమును విడువకు
ము. సత్య సంపదవలన తానును, తన్నాశ్రయించిన వారును, తానాశ్రయించిన
వారును, సర్వకాల సర్వావస్థలయందును సమస్తమైన కష్టములనుండి కాపాడ
బడుచుందురు. సత్యము నియమవ్రతముగ గలవారిని జూచి మృత్యుదేవతయైనను
భయపడుచున్నది. సత్యవ్రతము గలవారికి దేవుడు సులభుడగుచున్నాడు. స
త్యవంతులకంటె జ్ఞానులు లేనేలేరు. సత్యమను భూషణము ధరించినవారికి తమ
శృంగారమునకని యలంకరించుకొనిన భూషణములన్నియు మట్టిపెళ్లలవలె గన
బడుచు శరీరమునకు భారముగా తోచుచుండును. ఇంద్రునివంటి భోగమును
పొందుచున్నవారైనను సత్యము తప్పుటచేత మితిమీరిన కష్టమును పొందుదురు.
విలువగలిగిన నగలు తమయంగమును ప్రకాశింపజేయునట్లు సత్యము వెలలేని తమ
గుణములను భూషించుచున్నది. సత్యమునకు మించిన పదార్థ మీమహాపరలోకము
నందేదియు లేదు. ఏస్థలమునందు సత్యవాక్య పరిపాలనము జరుగుచున్నదో యా
స్థలమే స్వర్గలోకమని పెద్దలు చెప్పుదురు. సత్యమును యనుసరించువారు శాశ్వ
తక్కినవారు దాని సుకృతకార్యము లిట్టివని వర్ణింపజాలరు. సత్యమునందే సర్వ
మును ఇమిడియున్నది. మంచికార్యములైనను, చెడ్డకార్యములైనను చేయుచున్న
నప్పుడు సత్యమునకు మాత్రము హానిని గలిగింపకుము. ఆపదలు వచ్చినప్పుడును
దీనవృత్తి గల్గినప్పుడును సత్యమును మాత్రము విడువకుము. జననిని నీవు దృఢముగా

కలదైన గాపాడుచుండునో అట్టి సత్యము నన్ను గాపాడుచుండును. ప్రాణావసానకాలమందైనను సత్యమును విడువకుము. సత్యముకంటె శ్రేయస్కరమైన తపస్సును, దానమును, యాగమును, వ్రతమును, మతమును లేవని పెద్దలు చెప్పుదురు. అసత్యమాడుటవలన గొన్ని కోట్ల పాతకలు కలుగుచున్నవని విడువకుము. సత్యవ్రతము కలవారికి గొండవంటి యాపదలైనను దమ మహిమచేత మంచువలె మాయమగుచున్నది. గోవులు తమ్ముగను పోషించుచున్న వారియందు కృతజ్ఞత కలిగి పాలిచ్చుచున్నను దమ్ము నాదరించుచున్న వారికి గొన్ని సమయములను బహుకొమ్ములతో పొడుచుచున్నవి. ఆప్రకారముగా పొడుచుటచేత యీ క్ష్య జంతు వాటిని విడచిపెట్టుటకు నెవ్వరు ప్రయత్నించుచున్నారు. కాబట్టి సత్యమువలన గలిగెడు కష్టములను గుఱించి చింతింపకుము. ఏసత్య ప్రభావముచేత పాపకలు గలుగుచున్నవో, ఆ సత్యప్రభావమే సుఖమును గలిగించుచున్నది. ఒకరికి యాపదలనుండి రక్షింప వలసినను నీప్రాణములైన నిచ్చుటకు సందేహింపకుము గాని సత్యమును విడువకుము. సత్యవంతు లెప్పుడును సర్వ దిక్కులను ప్రకాశింపుచుందురు. సత్యము వలననే చంద్ర సూర్యులవలన శీతలోష్ణములు గలుగుటయు, మేఘముల వర్షము గురియుటయు, భూమిని సస్యములుపండుటయు, మనుజులకు గోరిన పదార్థములు లభించుటయు, సముద్రములు హద్దు మీఱకుండుటయు, భూతభవిష్యద్వర్తమానముల వెలుంగుటయు గలుగుచున్నది. ఇంతయేల, ఆధారములేని సత్యము సర్వమునకు నాధారముగా నున్నది. సత్యము నశించు నప్పుడు జలస్థలావృతమైన యీ క్షేత్రమంతయు లయింపుచున్నది. కాబట్టి, మదనమంజరీ, సత్య ప్రతివ్రతలకు మించినవా రీలోకమున నితరులున్నారని నమ్మకుము. పతిబుద్ధి ననుసరించి తన్ను దాను కాపాడుకొనుచు భర్తను కాపాడునది భార్యయనబడుచున్నది. ఎన్ని వ్రతములను జేసినను, యెన్ని దైవములను గొల్చినను, లోకమందలి పుణ్యక్షేత్రముల నన్నిటిని దర్శించినను పెక్కు విధములైన దానముల జేసినను, తపస్సు, యోగము మొదలగునవి యభ్యసించినను యతిథులకు నన్నమిడినను, బంధువుల సత్కరించినను కులాంగన యనుదిన తనపతిని సేవించి పొందిన పుణ్యమును బొందజాలదు. విధి యిట్లుండగా, జాయలు తమకు సక్రమైన పాతివ్రత్య ధర్మమును దలపక తమకు దోచినట్లు, నోములును, యాత్రలును, పూజలను, జేయుటకు బ్రయత్నించుచున్నారు. చేయుచున్నారు. ఇది

మూఢత్వముకంటె నితరము కానవితోచుచున్నది. సాధారణముగా లోకమందు నలంకరించుకొనుట యని చెప్పునట్టుల లోకులను తాను మాఁటియు లోకులు తన్ను చూచియు సంతసించుటకుగాక నిశ్చయమైన కోరికగల కాంతలు తమపతుల సుఖ పెంచుటకంటె నితరమైన కోరికలను గోరుదురా. మనము తినెడు పదార్థములయం దు అన్నము శ్రేష్ఠమైనదియు ప్రధానమైనదియుగానున్నది. మనము భుజించుటకు అన్నముకంటె, విలువగలిగినట్టియు రుచిగలిగినట్టియు మనోజ్ఞములైనట్టియు బదార్థములు కలిగియుండినను, రొంక కబళమన్నము లేకున్న తనివితీరుచున్నదా? అన్నమువిడిచి దక్కిన పదార్థముల కడుపునిండ దిన్నను మనకుఁ దృప్తి నివర్తింపదు ముఖ్యమైన పదార్థము లేనందున అన్నముకంటె వెలగలిగినన్ని తిన్న పదార్థములు మనకు లేని పిచ్చిని గొనితెచ్చునవి. గట్టి సమాజమైన నాహారము గల వేళలకు మన మమితముగ కాసులు వ్యయపఱచి గడ్డికంటె విలువగలిగిన పదార్థము లెన్ని తెచ్చి వశెట్టినను మన వ్యయమునకు తగినన్ని ఫలము నిచ్చుచున్నదా. పాలకై మనము పడిన ప్రయాసమంతయు వ్యర్థమగుచున్నదిగదా. ఈవిధముగ నాలోచించి మనము చేయవలసిన కార్యములలో ప్రధానకార్యమిట్టిదని తెలిసికొనుడు. మనము లోకము లైన రత్నాభరణముల నలంకరించుకొని తళతళమని మెఱయుచున్న చీని చీనాంబరములను ధరించుకొని, సుగంధతావులు వెలయుచున్న వాసనద్రవ్యముల నలదుకొని చెలికత్తియలు వెంటరాగ హర్మ్య భవనముల నుసలుచున్న వంటగత్తెలుగాని కొందరు స్త్రీలు మనలను చూచినతోడనే దుఃఖింపసాగిరి. హర్మ్య భవనముల నుసలుచున్నను మసిబూసిన మారెడుకాయలవలె నున్న మనము మన కోపమును గప్పిపెట్టుకొనలేక వారిని గొట్టబోతిమి. రసహీనమైన కోపముచేత వారు మరింత దుఃఖపడసాగిరి. మనది తప్పన్నమాటను మఱచి నిర్వహింప బూనిన ప్రయోజకత్వమును జూడుము. వారి దుఃఖమునకు కారణ మొకటియుండకుండునా? కారణము లేనప్పుడు వారు దుఃఖించుటకు పనియేమి? మన మొదట తెలికము లేనందున మనలను జూచినతోడనే విధవలమనుకొని పసుపుబూసినప్రతిక్రియాలా పిశాచమును విడువలేక నగలను ధరించుకొని, రమ్యమైన పుట్టములను గట్టుకొని, సుగంధతావుల నలదుకొని విలాసముల తిరుగుచున్నామని దూష్యసాగిరి. వారియందు లేశమైనను తప్పున్నదని చెప్పవచ్చునా? వారి దుఃఖమునకు కారణము కనుగొనలేక మన మూఢత్వముచేత వారలను కొట్టబోతిమి. వెలుగంగ నగాను

ధరించినప్పటికి చిన్న కుంకుమబొట్టు మన మస్తకమున కెంతయందమును మన మంది కొఱకని యనుభవించుచున్న భోగములను మనదౌర్భాగ్యహీనతను పరులకు జూపి నవి. మనరూపములుగా నున్నను వాని మొగములు ననుసరించుకొని యున్న. నగలే బారికి మనకెంతయు నంతగత్తెలగా గనబడునట్లు చేసినవి. చిన్న కుంకుమబొట్టు ధరింపనుండిన మనకెంతో హీనత్వము గలుగుచుండగా మనకు ప్రధానమగు యాభారమైన పతిసేవను విడచి మనము చేయుచున్న కార్యములు మనకెట్టి సుసంపన్నతమి మును గొనితెచ్చుచున్నవో చూడుము. మన వృథా ప్రయాసలవలన మనకు గలుగనున్న హీనగతి నించుక యోచించుము. తిలకమును ధరించి పులకించునట్లును, యన్నమును దిని తృప్తిబొందినట్లును పతి శుశ్రూష చేయక నీవ్రతములు చేసినను చేయకున్న నొక్కటేగదా. చిత్తశుద్ధి లేక చేసిన పూజవలె పతిభక్తి లేని యిల్లాండ్రకు నేమి పుణ్యము కలుగుచున్నది. నిశ్చయమైన మనస్సుచేత తమకు మంచిగతి గలుగ గోరువారు పతిసేవకంటె నితరవ్రతముల ననుష్ఠింపరే యనుష్ఠింపరు. పురాణమంతయు విన్నను కథానాయకుని దెలిసికోలేనట్లు దేహమును కష్టపెట్టి యనుష్ఠించిన వ్రతములన్నియు నిస్సారమగుచున్నవి. పతిభక్తిలేక కోటిపర్యాయములు కాశీయాత్ర చేసినను కర్మము తీరుచున్నదా ? కుంకుమబొట్టునకు తోడుగా ధరించిన నగలవలె పతిసేవకు తోడుగా చేసిన పుణ్యకార్యములు మనకెంతో యానందమును శ్రేయమును గలిగించుచున్నవి. కాబట్టి నీ ప్రవర్తనలలో పతిని సేవించుటయే ప్రధానకార్యమనియు దానికి మించిన పని మరియొకటి లేదనియు నసడ్డసేయుటకు గలదైన నెంచకుము. సత్యమే వ్రతముగా గలిగి పతిని దైవసమానునిగా బూజించు మగువలకు భూతభవిష్యద్వర్తమాన కాలములలో జరిగిన, జరుగబోవుచున్న జరుగుచున్న విషయములెవ్వరకాస్యముగానుండగలవు. అమ్మా, మదనమంజరీ, మఱియు జెప్పుచున్నాను వినుము. ఇప్పుడు నిజముగా మన కాళ్ళు చేతులను బంధించిన కాటినుండి తప్పించుకొనుటకు మనమెంత యోగ్యమైన మాటలచేత బంధించుచున్న వారిని బ్రార్థించుచున్నాము. మన పలుకు లెంతగర్వములేనివైనయు దుడుకు మన దీనవాక్యములను విననప్పుడు మనకెంతో దుఃఖము కలుగుచున్నను. కఠినకఠోరములైన మాటలవలన మనకు విముక్తి కలుగుచున్నదా? మన ప్రార్థనచేత గనికరించి మన బంధనములను దప్పించిన మనకెంత యానందము కలుగుచున్నది. బంధనమున

ములో బడినప్పుడు గలుగు మాటలచేత గట్టువడినదియు, చిక్కనిమాటచే సంపాదితమైనది
యు మనకుంగదా, కావున మనము పాణిగ్రహణము చేసికొన్నప్పటి బంధనము
నకు లోబడితిమి. ఇదినిరాకారబంధనమైనందున శాశ్వతముగా దీనిని ద్రెంపర
చుకొనగలుగుదుము. స్వేచ్ఛావినోదముల కైనంతమాత్రమున నీబంధనము తెగదు
న్నదా. భగవంతుఁడు నీప్రకారముగా నన్నియు దానకైమె తనయందు సన్నిహితముచే
కొని తనకెంతయు సంబంధము లేనివారై యున్నారో, ఆప్రకారముగా మనము
ను బద్ధింపబడినను తత్సంబంధమునైన విషయము లెవ్వియు దోషయుక్తములైనవి
గా నుండనటుల బ్రవర్తింపగలిగిన శక్తిని గలిగించుకొనినవారమైనప్పుడు మన
కన్నిభంగులను మేలు కలుగకుండునా? ఈవిషయమును యాలోచింపక మనము
ధర్మము నధికరింపజేసి మనపతులయెడ చూపించుచున్న యవిశ్వాసము మనకును మ
నపతులకును జేటు కలిగించుచున్నది. వారియందు గలవిశ్వాసముచే మనకు సౌఖ్యము
కలిగించి వారికిని సౌఖ్యము కలిగించునుగదా. మనము సహజమైన బంధనమున తగి
లినవార మగుటచేత మనకు గొంచెమైనను దానివలన సౌఖ్యమబ్బకుండునటుల మ
న పతులయెడ భక్తియును విధేయతను గలిగి వారియిష్టము ననుసరించి వర్తించు
చు తల్లిదండ్రుల నత్తమామలనుగూడ బ్రేమించుచు వారివలన మనమును బ్రేమిం
పబడునట్లు వర్తించుట న్యాయమనుట యెవ్వరెఱుగని విషయముగా నున్నది. దీని
మూలకారణమైన యనురాగమే కదా మనలను మనమాశ్రయించిన వారితో సంతో
షమున దేలించుచున్నది. మన మీరహస్యము నెఱుగక ననురాగ మన్న మాటను
భ్రాంతిగా మఱచిపోయి చిన్నతనమున తల్లిదండ్రు లింటనున్నపుడు దినిన తిండ్లను,
కట్టిన కట్టులను, యాడిన యాటలను, కోరిన కోరికలను చాలవని పెద్దవార
మై మగలతోడ గాపురము సేయుచున్నను మనకంటె చిన్న వయస్సు గలవారును
మన మార్గముల ననుసరించి వర్తింతు రనే యోచన కొంచెమైనను లేక మన పిచ్చి
తలంపులను విడువక మనచూపులు యందమైన విలాసములను చూడగోరగా, మన
నాసికము సువాసనలనాఘ్రాణింపగోరగా, మనచేతులు గుజ్జనగూళ్ళు వండగోర
గా, మనకాళ్ళు పొరుగింటికి నడువగోరగా, మన బుద్ధి కలతలు గోరగా, మన
కాలమంతయు వినోదములయందును, కయ్యములాడుటయందును, తగువులుదీర్చుట
యందును, పుక్కిటిపురాణములయందును గడచిపోగా మనగౌరవమును మన
ము కాపాడుకొని మన కీడు మేళ్ళను గుఱించి విచారింపజాలక యుండునంటి కాపు

ధనములైనను గార్యము లన్నిట కల్పించినట్లు మనకు ననురాగమునకు మారుగా విరాగము కలుగుచున్నది. మనకై కష్టబడి యారితైటమంది మగవిల్లచేరగానే మనయమానరణమట్లుండగా గుమ్మములో కాక్క కాలంయగానే లేనిపోనివిశ్వతకార్యములన్నియు దెలిపి రెండవకాలుగూడ బయటపెట్టునట్లు చేసిన తప్పెవరిది. పురుషులారా! నేడుమనము మోసి వారల నిష్కారణముగా నిందమును నిందింపవలసినదే. ఇంద్రియాధునటుచేత సుఖముకలుగునన్న యోచనకు మారుగా అభించిన చేటున్న వచ్చునుగదా. మన పుట్టుగలు హీనమును, మనము హీనులమును గాకుండిన మన మగలు మనలనాదరింపరనియు, మనలను దండింతురనియు నిరుగుపొరుగు వారలతో నేవిధముగా దెలిపి మగళించగలము. ఈవిషయమును గుఱించి దేవుని కీ నోళ్ళతో బాగదినను ప్రయోజన మేమున్నది, అన్నన్నా! మన మెటువంటి యనాచారములకు బాత్రులమైనారము. యోగ్యులైన పురుషుల హృదయానందమును కలవరపెట్టినదియు గలవరపడినదియు మన మేగదా? ఎంతటికార్యమైనను చేసినవారమును, చేయుచున్నవారమును, చేయబోవువారమును మనమైయుండగా మనము తెచ్చుకొనిన కీడును మనముగాక పరులెట్లు చక్కబెట్ట నేర్తురు. మనకండ్లకెదురనున్న దేవుని కండ్లులేని వారివలె జూడ నుపేక్షించునపుడు దైవము దైవము యని వేడుకొన్నను దేవు డేవిధముగ మనల నౌదార్యజూచును. మూఢేవుల వలె మూల్గుచున్న మనకు మత్సాహ మేవిధముగా గలుగుచున్నది. ఆనందము కలిగినపుడు సంతోషించితిని కాబట్టి దుఃఖము వచ్చినపుడు దుఃఖింపవలసిన దనే యోచనయే మంచిదని గలసినది చూచితివా, మదనమంజరీ, మనమూఢత్వమువలన గలిగిన మనోగర్వమును నోటి దుడుకు తనమును, ఇంతటి మోసమును దెచ్చిపెట్టుచున్నవి. మనము సర్వాధికారమును వహింపగలవారమైనను పురుషులకంటె మనకు నధికమైన బుద్ధిబలములు గలవారమైనను మనము వహింపవలసిన నేర్పు దెలిసికొనజాలక మన యిట్లు కష్టపడుచున్నాము. ఐకమత్యము లేక మనపురుషులయందు భేదబుద్ధినిదలచి మనకోరికల నీడేర్చుకొనునటుల నీడేర్చుకొనజాలక వారలయందు వసూయత గలిగి మనము పట్టిన కొమ్మ దిట్టముగాగ మన మూఢతలంపులయందె మన బుద్ధిని యుంచుకొన్నాము. మనతప్పులను మనమెఱుగలేక మనమిట్లు పరితపించుచున్నాము, మనము చేయబూనిన పనులన్నియు మన శక్తిని మించుచున్నవి. మన వ్యర్థపు యాలోచన ఫేడదరకపోగా కృతజ్ఞత గడిపెను నెప్పుడు కారుణ మైపుచున్నాము. మన హృదయములు

బుద్ధులగునట్లు మాడుకొనుచున్నాము. మనకొంతయును బగులైన తలచుచున్నాము. అందరు బ్రాణికండ్లకు వట్టియిసాచునట్లు మనరి కైకోరికలకై ... రి ఫలములు గానకపోవుటచేత మన మగలయెడ లేని విరోధములను గల్పించుకొని యిండ్లయందలి గృహారావ కృత్యములు సరకుసేయక మన బుట్టిండ్లు సేరుచున్నాము. కట్టా! ఏమి దురదృష్టము. మన బ్రతుకు లెంత వ్యర్థము లైపోయినవి. మన స్వాతంత్ర్యము నిలుపుకొను జాలక మనమై కడువయలుండున ట్లేర్పఱచుకొనుచున్నాము. అప్పులవాండ్లవలె మనమగల నిర్బంధించుచున్నాము. కందిరీగలవలె కుట్టుచున్నాము. చెదపురుగులవలె చీకాకుబరచుచున్నాము. మన గుట్టంతయును నితరులకడ కతమునకే వెలువరుకొని మనమె సిగ్గుపడుచున్నాము. ఈప్రకారముగా పలువిధములైన వాదములను కల్పించుకొని దుఃఖించ వలసినంత యవసరము కులకాంతల కేమున్నది. మనతోడివారల సౌఖ్యమైన కాపురములుచూచి యోర్చ్చుటచేత కంటగాలిన ధారలవలన మనకండ్లకు నొప్పికలుగుచున్నది మన యేడ్పులవలన మనకంఠములు బాధింపబడుచున్నవి. మన నిక్కలిచేష్టలవలన మనశరీరము లాయాసముచేత బడలుచున్నవి. అయ్యయ్యో, గొంతెమ్మకోరికలకై మన పెట్లు సహింపరాని నీచవృత్తులకు బద్ధులమగుచున్నాము. వాటివలననే గదా పెద్దపేరువహించి లేనికష్టములను కల్పించుకొని మనమగలు కష్టపడునట్లు వ్రతములను పూనుచున్నాము. పరుల మేలు గోరుటకు నరులమై పుట్టియును కీడుచేయుచున్నాము కదా. ఛీ, విచ్చపుకోరికలు, మన బ్రతుకులను పాడుచేయుచున్నవి, మనలను హింసింపుచున్నవి, పరులను హింసించినట్లు చేయుచున్నవి. హా మనలను చూచినతోడనే మనహృదయేశ్వరులెంతయానందించుచున్నారు, మనపతులనుచూచి మనమగలెంత సంతోషించుచున్నారు. సహజమైన యాహారము లేకపోయినను మన దుఃఖరోగము వారికడుపులు నింపి జఠరాగ్నికి బలమొసగి యాకలిని చల్లార్చుచున్నది. క్షీరశర్కరలకంటె మధురముగా రుచింపుచున్నది, విధికృతము, దీనులు దీనత్వవశమున మకల నాశ్రయించి వారి కోరిక లీడేరక పోగా మనలను నిందించునట్లు మనమును మనమగల నాశ్రయించి కాపురము సేయుచున్నాము, లేదా నటించుచున్నాము. ఇహపర సౌఖ్యములకు దూరముగా నుండుటకే కాబోలు బుద్ధిమంతులు మను కెంతో యుత్సాహముగా వివాహమునకు దలయూపినది. మనశరీరముల నిత్యముఅనిత్యము తెలుసుకొని వానిని నలంకరించుటకు మన మనిత్యమైన నటనలనుమాని యనిత్యమైన పదార్థములనే కో

రుకొనుచున్నాము గదా. చూచితివా, ఒక్క యసత్య పదార్థమును కోరి యసత్య పదార్థములలో నొక్కటైన మనమును చీకాకు బఱచి పొందించిన పదార్థములవలన గతిగాదు. సౌఖ్యము వినమంతయైన లేకపోగా పరలోక మంతయును, ఇహ సౌఖ్యములకు ద గిలినట్టుల యనుభవించుచున్న యుత్తములకు దొరకు చెప్పదగిన సౌఖ్యముల నను భవింపుచు [illegible]గా నరకమునందు కాలము గడుపుటకు దుష్టతనము మనగతి మనకు నిర్ణయించుచున్నది. అయినను మనసౌఖ్యము లింతటితో గడతేరుచున్నవా. అయ్యో! మన మటువంటి నోము నోచుకొనలేదు గదా? మన చేతులతో మ నము హత్యచేసికొని పండువంటి కాపురమును కాళ్ళతో దన్ని మనము నిరుత్సా హులమై మనముగోరిన పురుషుల యుత్సాహములను రూపుమాపిన మనపాటు లు జ్ఞప్తికి వచ్చినప్పుడు గదా మన హృదయానందము మనకే తెలియుచున్నది. అవి యిట్టివని వివరించుటకు లోకాధారుడైన భగవంతుడే గాక తక్కిన వారె వ్వరు సమర్థులు కాగలరు. మన మింక రింపులు మూలబడినను మనకు బుద్ధిలే క మన కపటయోగడములు తృప్తిబొందునట్లు మనయూహలు సైదోడు కాగా మనము కోరిమించిన మలినవాసనలచేత కష్టములే కలుగుచుండగా మనమేలుగో రి హితోపదేశము చేయుచున్నవారిని మనము నిందించుటమాత్రము మానకుంటిమి. చూడగా మనల ననుసరించుకొనియున్న నిర్భాగ్యదేవతయొక్క యుత్కృష్ట మైన నదృష్టమనియే చెప్పవచ్చును. మన హీన పౌరుషములను వర్ణించుటకు వేయి సంవత్సరములైనను చాలవు. మదనమంజరీ, సత్యము ననుసరించువారికి నిర యమ్ములయి బన్నిమాలినవి గావే. కాబట్టి యీవిషయమును యొక్కింతటిననిత లయూపక నీపతియెడల మెలగవలసిన క్రమము నెఱిగి నీవు యతని బుద్ధి ననుసరిం పుమకేని సర్వకాల సర్వావస్థ యందును నీవు రక్షింపబడుదువు. ఇది సత్యము, సత్యము. ఈ విషయమును చక్కగా విశదపరచగలిగిన యొక చిన్న కథను చెప్పు చున్నాను వినుము. మదనమంజరీ. ఒక దేశమునందొక రాజు మాటలచేతనే య శము కలుగుననియు, మాటలచేతనే నపయశము కలుగుననియు, మాటలచేతనే మర్యాదలు కలుగుననియు, మాటలచేతనే పగలు సహితము మాని మిత్రత్వము కలు గుననే పూర్వుల వచనమును పరిశోధింప దలచి మాణిక్యమును కొనికొని తన పట్టణమునందు సంచరించుచుండెను. ఇట్లుండగా, మాణిక్యమును దాని ప్రకా శమును తెలుగానున్నను. మాణిక్య మొక్క విలువైనట్టుల నా భూపాలుడును

తని లేమయు స్త్రీ పురుషులైనను దానికి జ్ఞానమను కవచమువలన దొలిగిలిగి ను
అల సొజ్ఞానమును తనయంత దిగవిడ్చికొని శాస్త్ర ప్రకాశింపుచు నుండగా, అప్రియ
నము అవేశముచేసి యొకరి నాకరు వాడ బాయక వతి లెక్కచున్నను యొకనాడు
తన యంతరంగమున నంతఃపురము పరీక్షింతమని యూహించి తన చెలికత్తియ
జాతెంగిన యొక వృద్ధస్త్రీవలె ప్రచ్ఛన్నవేషమును దీసికొని పో[illegible] కడ గావ
లియుండి యంతఃపురమునకు బోవుచున్న నాకు పరిచారకురాలినిగని "అమ్మా!,
నన్ను మఱచిపోయినావా"? అని కౌగిలించుకొని కన్నీరు విడువజొచ్చెను. అప్పు
డా పరిచారిక, "ఓయమ్మా, ఇదుపుము, విడుపుము. నన్నెన్న తెరుగనిదానివలె
కౌగిలించుకొని యేడ్చుట జూడగా వింతగా నున్నది. మా యేలికసాని నాకై
వేచియుండును గావున త్వరితముగా పోవుచున్నాను" అని చెప్పెను. అమాట
లనువిని నామె మరలయు "ఓసీ, మాటలాడుటకుగూడ యింత కష్టముగా ను
న్నదా, మీరాచపత్ని యింక పరిచారికలు లేరని కాబోలు పాపము నీవు వచ్చువర
కు గనిపెట్టుకొనియుండును. నా కాలిగోటిని సాటిసేయని నీ మాటలు నావ్వరికి
తెర్పవచ్చినావు. నేను రాగొమరితను జూచి యెన్నో దినములైనందున నా మన
సు జూడవలె నన్న భ్రాంతి నన్నిచ్చటకు గొనితెచ్చినది. కాబట్టి నన్నచ్చటికి తీసికొ
నిపొమ్ము. నేనామెను చూడకుండ నేని తప్పక ప్రాణములు నీకొప్పన యమునకు
దాకపోయ వలసినదే సుమీ. ఒకసమయమునందేదైన నసందర్భముచేత నే నామె
సముఖమునకు రాగూడ న్న నిశయ మైనను నభ్యంతర పడిచుచున్న మమును
గవాక్షములగుండా తొంగితొంగిచూచిన జాలును. నామనోభ్రాంతిని విడిచి సుఖిం
ప్రుచున్నాను. నేటికి మూడుదినము నుండి నిద్రాహారములు లేకపోయి ను నాకు
చింతలేక పోయినది గాని మీ రాచపత్నిని జూడకుండుటచేత గలుగుచున్న వ్యథ
మాత్రము యిడి రకు నన్ను బీడింపక మానినది గాదు. బీదరాలనైన నాయం దయ
మునుంచియుంచి యీ పుణ్యమును గట్టుకొమ్ము." అనిన మంచి ని మనకవియ వ్యా వృ
త్తాంతము యెల్ల తన ప్రభురాలితో చెప్పగా నామెయు సమ్మతించి, తన్నుచూ
డ నభిలషించుచున్న నా వృద్ధురాలిని దయతోనే తీసికొని రావలసినదని చెలియను
కొందఱను పంపించి వృద్ధురాలి ను బూనిన దాసీజనముల నిమపురను ద్వారమును
గాచియుండమని యాజ్ఞాపించెను. అమ్మసఖియయ్యను రాగొమరితయాజ్ఞాప్ర
కారము వినగానే కృతాంజలీబద్ధయై, నితాంత సంతోషముతో తన కోరిక నీడేర

నని చెలికత్తెలంత నంగీకరించుచు గొంతదూరముపోయి ప్రాకారము చుట్టునున్న యుద్యా
పారిజాతవనములను జూచి రాగోపరిత వారలకెల్ల కావలియుండినదో యెఱుగజా
లనంతయు కనులతో దాను కలవరించుచు మునలియవ్వను పిలిచి రాగోపరిత వసిం
చుచున్న భవనమదియే చూడుమని చెప్పుచు కావరి త్రోవను వారు జరుగ నాగతి
పారిజాతవనములు కాపున్న రాగోపరిత భవనమును చూచినతోడనే మాయమునలి
యు తత్తరపడుచు వెనుకకు దిరిగి జన ప్రచ్ఛన్న స్థితికి తగినట్లు కాలికి బుద్ధి చె
ప్పనారంభించెను. రాగోపరితను చూడకున్నంతమాత్రమున నే పారిజాతము తెగ
సిపోవుచున్నదని సమ్ము గ్రహించుకొని మందిరము చేరునప్పటికి మునలియవ్వ లో
కము చేయుచున్నదని పరిచారకులంతయు చేరి పలుకరించుచున్న మునలియవ్వ నా
ల్క్రాళ్ళని కట్టుకొనెను. అప్పుడా మునలియది నిష్కారణముగా చేతికేతదిక్కు
లావల నేవచ్చినదే, అయ్యో, అని పెద్ద కేకవేసి పరిచారకులను చూచి "ఓ
అమ్మలారా, నన్ను చంపుటకై యిన్నింత ఒలిమానుకొన్నాను. పారిజాతవనములను
కావలియుండి నన్ను తీసికొనిపొమ్మని మని చెప్పినప్పుడే మీ రొలికసాని గుణ
ము న్నీయు జక్కగా తెలియవచ్చుచున్నది. మీకు మాత్రము తెలియకుండ యెప్పుడు
బుద్ధి రమ్మన్నను వచ్చుచున్నదా. పెత్తనమైన యాగొంతెమ్మ కోరికను కోరు
కున్నాను. తమకు వలచిన కోరికలు కోరువారి కీవిధముగానే చేటుకలిగి తీరియూ
యున్నదనుకొనని నాకిప్పుడు చక్కగా బోధపడుచున్నది. తెలివిగలవా రెల్లప్పు
డును తమకున్నంతటితో తృప్తిబొందుచు కలిగిన కలిమికి తగినంతవరకే గిలించిన
దానికై వగవక నుందురు. అటువంటి మునలియల యుపదేశమును దిట్టముగా
నేరిచి మానసైనను నాపంచను పరుండనీక నన్ను చిరకాలమునుండి కనిపెట్టు
కొనియున్న మృత్యుదేవత తననామమును సార్థకపఱచుకొనుటకే నన్నిచ్చటకు
ఆశ్రయమాత్రకాలమున నెఱచుచున్న సుకన్యను జూచి నైశ్వరుని మంకి, "బిడ్డా, నీ వెప్పుడును గాని నీ యక్కచెల్లెండ్ర మతి చిర కాలసౌఖ్యమును గలిగించునట్టి నిష్ఠ యెన్నఁడు మానఁగూడదు! శుభబుద్ధి నొసఁగెడి పుణ్య పురుషుల కార్యములను జయము గా నెఱవేర్చుట నమశ్శివాయ భక్తిగల వారికి కూడ సౌఖ్యముగలిగించు ననుట నిక్కంబియ మైనది. ఇది నిశ్చయము సుమండీ, నేను బోవుచున్నాను. నీ వింటికిఁ బోవ్వలె గాక సుమీ" అని చెప్పి యప్పటినుండి గదలి తనయాశ్రమములో రాజపుత్రి వద్దకుఁ బోయి నిజవృత్తాంతమును దయ దెలియఁజేసెను. ఈ సమాచారమును విన్నతోడనే రాగాంబుజ నేత్ర యగు నామె సంతోషముతో "అమ్మా, నీవు చెప్పిన సుకన్య రాజులను జూచుటకు నా మనస్సెంతో తత్తరపడుచున్నది, అట్టిపతివ్రత లీపురమునను డుటవల్లనే గదా ధర్మము నాల్గుపాదముల నడచుచున్నది. లోకము సుస్థిరమై యుండగలిగిన స్త్రీలు పతివ్రతలగుటవలననే గదా తాము సద్గతులను బొందుటయే గాక తమవారినిగూడ సద్గతులను బొందించుచున్నారు. తాము వసించుచున్న దేశమైనను పుణ్యలోకముగా మారకుండునా. అట్టివారల నిల్లాండ్రగా గలిగిన పురుషుల సౌఖ్యము లిట్టివని యెవ్వరు నిర్ణయింపగలరు. కాబట్టి యిట్టిపావన చరిత్రలైన వారల నిచ్చటకు దెచ్చు భారము నీదని నమ్మికొనియున్నాను. అట్టివారితోడి సంభాషణము చిరకాలసౌఖ్యమును గలిగించునని తోచుచున్నది. వారిని జూచినప్పుడే పాపములు దమ చేయునట్టివి పాఱిపోవా. వారితోడి సాంగత్యము మనమునకు వన్నె గలిగింపదా. వారలను జూచినగాని నేనిప్పుడు బొందుచున్న మనోవికాసమునకు మార్పు గలుగదని తోచుచున్నది." అనిన విని, మాయ మునుసని, "ఓహో బాలా, సుందరాంగీ, నీవుమాత్రము పుణ్యాంగన కావా, నీకంటె వారధికులని నేనాలోచింపను. వారు నీతోటివారు లే గాని నీకంటె యధికులైనవారు గారు. నీవన్ని క్షత్రియోత్తమురాలవు, వారు బ్రాహ్మణోత్తములు, జాతిభేదముచే నీకంటె వారధికులని దలంచుచున్నావేమో కాని జాతికంటె గుణము ప్రధానమగుటచేత నీకంటె వారధికులని నే ననుకొనను, అయినను నీవు కోరినట్లు వారి నిచ్చటకు దెచ్చుటకే యభ్యంతరము లేదు. కాని నేను పిలచినంతమాత్రముచేత వచ్చుచున్నారా. వారేమి అత్తవారింటియందున్నారో [illegible]. ఎవ్వరైన పిలిచినప్పుడు నిత్యమాత్రము బోవుచున్నారా. ఎందుకే కోరకను గొంకొనుచున్నారు. అయినను నీవింతబతిమాలుకొనుచున్న దాన నీకు

గతి జారలతో యున్నచో విశదము చేయజాల్లను. ఇంక [illegible]
యుండును "నేనేమి చేయగలదానను" అని చెప్పి యచ్చటను విడచి [illegible]
[illegible] బోయి నిజరూపమును ధరించుకొని రావకార్యములన్నియు [illegible] సాధ్యము
తనముకాగానే బాహుక చెప్పిన సంకేతపురమునకు బోయెను. [illegible]
తన నాథుడు వచ్చుటయే తడవుగా తన సుతకటింతికి [illegible]
వినయ భక్తి యుక్తులతో బూజించి సరస సల్లాపములాడుచు [illegible]
యవ్వాచే వినిన పుణ్యాంగన చరిత్రమంతయు సాంగముగా విన్నవించి తనకోరి
కను విశదపరచెను. అప్పుడు స్వతంత్రము గలిగిన యా జనపాలుడు తన
పత్నియొక్క యుదారగుణములకు జెవియొగ్గి, "నారీమణీ, లోకములో మొట్ట
మొదగాని స్త్రీజనములకిమా తమ కోరికలను విధముగా [illegible]
యునెరయించు మక్కరయుండును. అట్టికోరికలకు మనసీగా కారిణము, సంకల
మైన మార్గము నాస్థాపనచుకొని ఇప్పుడు [illegible] గట్టు [illegible]
మైనను గలుగుచున్నదా. మనుష్య నీవు కోరిన కోరిక లో తేది కొన సాగిన తో
యునది. మిక్కిలి యసాధ్యములైనట్టి యంత వింతలైన కార్యములన్నియు గడచి
[illegible] చుండగా దుర్భరమైన నీకార్యము కొనసాగకుండునే. కొనసాగక పోయినను నీ
కెంతో విచారముగా నుండకుండునే, సతీరత్నమా, తెల్లవారగానే వారలను
బోడితెమ్మని చిన్నవులతో నీ దాసీజనములను బంపి నీకోరిక కొనసాగునట్లు
యిష్టాగోష్ఠి సలుపుమని చెప్పి యచ్చటనుండి కదలిపోయెను."

అప్పుడు రాగామరిత తన కోరిక నీడేర్చినందుకు భగవంతుని మిగుల
కీర్తించుచు మితములేని సంతోషముతో తన చెలులలో పెద్దలైన [illegible]
దానినిబిలిచి తెల్లవారగానే పౌరజనములతో బల్లికిని మీ [illegible] మునకు
దీసికొనిపోయి మాయుత్తమపుదాసి యని కోడండ్రేకురము దీసికొని [illegible]
సినవని యాజ్ఞాపించెను. సశోర్కయు రాగామరిత చెప్పిన పలుకులను [illegible]
వహించి తనస్థానమునకు బోయెను. ఈసమాచారమిట్లుండగా [illegible]
[illegible] తొలికోడి కూయగానే లేచి కాలోచిత కృత్యములను దీర్చుకొని [illegible]
[illegible] ధరించుకొనిన [illegible] వేషమును వేసికొని తెల్లవారకమునుపే [illegible]
[illegible] గృహమునకు బోయి [illegible] తన నింతకు మునుపు [illegible]
[illegible] చేత [illegible] సన్మానింపక లోనికిబోయి [illegible] బిలిచి

యైశ్వర్య, పుణ్యాత్ములారా, పతివ్రతాతిలకములైన మీకొఱకు యిచ్చురను పట్టపురా ణిగారెదురు చూచుచున్నది. మీరాదరమున రాణిగారి సముఖమునకు వెళ్లి కొనిపోవుటకే వచ్చియుంటిమి మాదుసఖురాలా. ఆలస్యము చేయక వారిని రాణిగారి సదనమున నకు నేను వెంబడి తీసుకొని పోవుచున్నాను శ్రేయమును చింతించుచున్నది సుమీ" అని చెప్పుచుండగా ఇద్దరు నా వెంట నగరమునకు చేరిరి. ఈనగరాకారముజూచి మేదాని భట్టునకు ఆశ్చర్యకరమగునది మిక్కిలి చిత్రముగానున్నది. ఈపురమునందుండెడు స్త్రీజన ములు సౌకుమార్యమున్నవారు వారిలో నొక్కొక్కరైనను విలువనంపక ప్రత్యేకము గా కీర్తి మాత్రము విలువనంపుటకు చేసిన నాకు కారణముండకుండునా. మన స్సునకెల్లను మరి కీర్తిని విరివించుటకు గొప్పకారణముగా నుండవచ్చును. ఇంతే గాక వీరందరు మనుపటివిరోధముల నన్నిటిని మానుకొని యన్యోన్యముగా కల సిమెలసి గృహకృత్యములు చేయుచున్నారు. ఈవిధముననే నాకు మిక్కిలియాశ్చర్య మును గలిగించుచున్నది, ఒకమంచి కార్యమునకు ఉపదేశించుచున్నట్లు యెంతో ప్రయాసపడినగాని దొరకని రాణిగారి దర్శనము కిరికెక్కుటకుచేరుచు సులభముగా వున్నది. వీరెంతో పుణ్యాత్ములుగాకపోయిన రాణిగారిదర్శన మారికి సామా న్యులకు లభించుచున్నదా. ఈ బట్టి రాణిగారికీర్తిని చూచుకొనిన వారిభాగ్యము కేవల్ మిక్కుటమగుటకు విశేషమునకు లోబడుచున్నాను. అని తనలో తాను యోచించుకొ ని కోమలంగ్రుసుబడిచి రాణిగారి యుత్తర్వును పొందిన వెంటనే త్వరితముగా పోయిరం డని యాజ్ఞాపించెను. సుశీలాదులకీర్తి ప్రాంతము చేరినయటుగాని పరమైశ్వర్యము ను బొందుచు రాణిగారిని జూడగలిగిన భాగ్యము నేటికబ్బినదిగదాయని మను మున దాస్యమునభవించుకొని వెళ్లిపోయిరి, ఈప్రకారముగా మేదానిభట్టు కొడ పుత్రుడును రాణిగారియొక్క భవనమునుచేరగానే రాణిగారు తమను ప రమానందముతో సత్కరించి పలుపరివిధముల నమస్కరించుచు, కుంకుమ గంధా క్షతలుండలగు బహువస్త్రద్రవ్యముల చేత నలంకరించి, తామాకుచోటుగూర్చుండి "సా ధ్వీలలామలారా, పలుమనుబోధించియున్న నాప్రవాహము మీరెరింగించుటవలన భాగ్య ము గామాత్రమది సమస్తమే, పతివ్రతాతిలకములగు మిమ్మును గీర్తించుటకు నా కు ఈదినము, మీప్రసన్నము చేతనే నాకిపుడు గర్వముయున్న కామధేనువు లభ్య మగుచున్నది. గనుక నెన్నికగల్గిన మంచిభాగ్యములును, పరిపూర్ణమైన మనస్సమ్మతులగు వారలును, మతవిరోధులునైన మీప్రసన్నతమూలముచేతనే దర్శ

[illegible] స్వర్గ[illegible] [illegible] యు సామాగమునా [illegible] ప్రత్యేక[illegible] [illegible] యని చెప్పబా[illegible] మీబోటి పూజ్యు[illegible] [illegible] మర్యాదస్థులైనను మంచిగతిని బొందుచున్నారు. అని యథా[illegible] [illegible] బుట్ల చెప్పను. ఈమాటలను వినినమ్మల "చెల్లీ, నా హృదయము [illegible] నీ వింతగా బాగదుటజూడగా నాకు ఆశ్చర్యమును గలిగి [illegible] తీర్మానంబు సంపూర్తురాలవగు నీయందు శ్రీదేవీకళలన్నియు మూర్తీభవించి [illegible] కమునకంతయు వన్నెదెచ్చుచున్న నీదర్శనము [illegible] జేయగా, కోరినను లభింపనట్టి నీచల్లనిచూపులకు పాత్రులైరి. [illegible] ర్యమును జేసిన పూర్వకర్మల విశేషము పవిత్రతకాగా, [illegible] పదవి లోకేశ్వరునిచే గలుగుచుండగా మానవుల గలుగననుటజూడగా [illegible] సందేహమును గలిగించుచున్నది. పరమాత్ముడు [illegible] వారివారికి [illegible] వివేకము నొసగియున్నాడనుట నెవరెఱుగని విషయము. అట్టిసామాన్య వివేకముచే కొందరు సజ్జన సాంగత్యముచేత నయవినయగుణ సంపన్నులై [illegible] లను సర్వదా బూజించుచు జాలితలకను దయ మంచి గుణములను బోధించి [illegible] ష్ట గుణములను బోనడచి సార్థకనాములై వ్యవహరింపుచున్నారు కారా. మరికొం దరు దుర్జనులతోగూడి కల్పితగుణములను చేర్చుకొని [illegible] హింసించుచు తమ వారినిగూడ నాగుణముల ననుసరించుమనటుల బోధించి లోకమునందు [illegible] క్కుచున్నారు కారా. ఈవిధముగనయిన లక్షణముల ననుసరించి [illegible] మును సామాన్యులమే గాక సర్వజ్ఞ[illegible] సర్వజ్ఞల[illegible] [illegible] గలుగుచున్నదా. ఈ [illegible] లోకము[illegible] న్న మీబోటి స్త్రీరత్నములకేగాని తక్కినవారికి [illegible] అనిచెప్పగా విని రాణి [illegible] చిరునగవునగుచు "అమ్మా, నీ[illegible] చెప్పుచున్నావు. నాయందున్న [illegible] బ్రాహ్మణులకు గలిగిన [illegible] యు నాధిక్యతయున్నదా. శ్రేష్ఠత్వమును నొసగినవి. పూజ్యనీయ [illegible] [illegible] నీరసులుగాని [illegible] [illegible] కార్యమొకటి భూమండలమున [illegible] గుచున్నదా. [illegible] మహాత్ముల [illegible]

[illegible] చక్షుస్సు స్వభావముగా నుండిన దివ్యమంత్రి గానరెను, ఆ భారము తీర్చి చనువరెను, కార్యశీల [illegible] విచారించరెను, సహాయము సేయు మన్న తెలుపగలవారెను, కామము లేని కాంతలవారెను, నియతి లేని తటాకము గారెను, వాసన లేని పుష్పము గారెను, కాంతి లేని రత్నము గారెను, జీవము లేని యుండ్ల గారెను, పాతాళలోకము [illegible] న్నట్టి కర్పూరెను, పచ్చికలేని బయలు గారెను, పుష్పములోనుండు పామువరెను, చేతులు కాళ్లు యుండియు లేని విమర్శకులు వారెను, పరోపకారము చేయని పంథవారెను, కాము ములు గల కన్య గారెను, మోహము లేని యత్నము గారెను, ఆముదము లేని దీపము వలెను, కాంతులు లేని [illegible] కోకిలవరెను, [illegible] పులిమీది మాణిక్యమువలెను, [illegible] యుండున్న బండివలెను, అవుపొదుగులోని పాలువలెను, నేవి యము నందును [illegible] వారి వలె మూఢులనగ [illegible] యుండుచున్నను, దమ్ము తాము బాగుపరచుకొనక నితరులను బాగుచేయ సత్వమును సమర్థ్యముగాగా నొక్కడమా [illegible] ప్రవర్తించుచుందురు. దుర్మార్గులు వారిం జూచి మూఢులనియు, సన్మార్గులు వివేకులనియు దంచుచున్నారు గాని, మూఢులయొక్క స్వభావమిట్టి దని తెలిసికొని వారిని మంచిమార్గమున నడిపించుచు నేను చేయువారును, వివేకుల యొక్క స్వభావమిట్టి దని తెలిసికొని దాని నవలంబించువారును యొక్క డను గాక సర్వత్ర చాటించియుందురేని మనుజులకు సమానత్వమప్పడే కలిగి లోకము నిత్యనాశ్రయించిన యీర్ష్యబాధలు లేక సుఖకరమప్పటికి కలిగియుండవచ్చును. అటులగాక యుటవలన నెగడా మూఢులు, మూఢులుగాను, వివేకులు, వివేకులుగాను, కొన్ని సమయము యందు వివేకులు మూఢులుగాను, మూఢులు వివేకులుగాను వ్యవహారించుచు జనులచే జేయబడినకార్యము లోకదానితో నాకటి [illegible] లోకరికి పశ్చాత్తాపము గాగా సంతోషదాయమైన కర యెల్లప్పుడును పొడ్చుమొగము తనకు ప్రధానాధారమైన గాత్రము గాగలిగి సర్వకాలము యందును ప్రపంచము తల్లడిల్లునట్లు చేయుచున్నది. ఏ ననగా, రాజులు దేశక్షేమమునుగూర్చి తగినంత కుశలబుద్ధితో శాసన నిర్మాణము జేయుచున్నారు. తమ మదికొలది చేయబడినట్టి శాసనమును జనులు మన్నించక వ్యతిరిక్తమైన పనులను చేయుటకు ప్రయత్నింపగా వమ ప్రయత్నము కొనసాగకుండుట వలన సంభవించుచున్న కష్టదశలు తమ్ము నాశ్రయించక మునుపే జాగరూకులై ప్రజను దండించుచున్నారు, తమ్మును పోషించుచున్న ప్రభువుయొక్క యుత్తరవు

లకు మీయందరికిని కలుగు గండమును తప్పించుటకై నిన్ను విడచి [illegible] శాసనమును జేయుదురే? దీనిచే మీ శత్రువులను గూడ నశింపజేయ [illegible] జూచుచున్నారు. ఇందువలన నాకే మనసు లోనికి సమ్మతి పోవుచున్నది [illegible] కలహములు బుట్టకుండునా? ఎన్ని దినములు నాలోచించినను రాజుని ప్రజల ను భయపెట్టుకుందురా? తన ప్రజ లేగదా యని రాజును దయచూపక [illegible] దెవ్వరిని వారు సర్వజ్ఞులమనుకొనవచ్చును. తమకు గల బుద్ధులను [illegible] దానును పరుల వలన గీడు రాకుండ సమకూర్చుకొనుట [illegible] వా లేగదా? బ్రాహ్మణులకు దప్ప తదితరుల కన్ని [illegible] ఆమాటలను విని, సుశీల, "దేవీ, ఔను, నీవు చెప్పినది నిజము గానున్నది. బ్రాహ్మణులే గాక తక్కినవారు కూడ జేయగలరని మన మెటుల యూహింపవచ్చును? నిర్మలమైనట్టియు, దృఢమైనట్టియు, మనసు గలవారి కే కార్యము నసాధ్యము కాదు. మనస్సు సమ్మతించినచో శత్రువులైనను మిత్రులగుటకు సందేహము లేదు." అని చెప్పుచుండగా ముసలి వేషముతో నున్న సాతేదు తన స్థానమును విడచి [illegible] గు గదిలోనికి బోయి తన మాయారూపమును మరుగుపరచి నిజరూపముతో [illegible] వినోదముగా బ్రసంగించుచున్న గది యొక్క ద్వారమునంటి నిలుచుండెను. అప్పుడు వీరందరును తనతో గూడి ప్రొద్దుపుచ్చుచున్న ముసలియామె నుగా [illegible] దుచు ద్వారమువద్ద నిలుచున్న సార్వభౌముని జూచి సింగము చేత జిక్కిన [illegible] కలవలె గడగడ వడంకుచు మూలకొకరు పరువులెత్తసాగిరి. రాజ్ఞామణి కరయుగల మంచుకొని యొక మూల నిలుచుండెను. వెంటనే తేదు, భవనములోనికి బోయి "సహోదరాంగనారా! మీయాసనములు విడచి యెందుకు బరుగెత్తుచున్నారు. మీచరిత్రమును విని మీకు మేలు చేయవలచి నేనే యిమ్మెచ్చట కరుదెంచి [illegible] తో రప్పించితిని. ఎక్కడైనను సహోదరులను జూచిన ప్రజలు సహోదరాంగనలు సిగ్గుపడుచున్నారా, నాడు మీరందరును కూడి మాటలాడుచున్నప్పుడు చిత్రమును గోరి మీవలన బిలువబడినవాడనై మీమాటలను విని మురియుచుంటిని." అని రాజపుత్రిని జూచి, "సుందరీమణీ, బాగున్నది, బాగున్నది. [illegible] వంతమాత్రము చేత నీతో వినోదముగా ముచ్చటించుచున్న నీ ప్రియసఖులను [illegible] నుమా నొకటు పరుగెత్తునట్లు చేయవచ్చునా. స్త్రీలను పద్మాకరముల [illegible] పెట్టుకొని సముద్రమును యీదుటకు సాహసించినట్లే గదా, భయపడుచు చెక్క-

సఖూవ్ళ్ళలవలె నిలువబడియున్న వీరిభయమునుదీర్పుము." అనిన ఈమాటలను శిర సావహించి రాకాపతి సఖీలాముల దగ్గఱకు బోవుచుండెను. అప్పుడు సఖీల మెల్లని స్వరముతో "సార్వభౌమతింకా, భార్యాప్రవాత్సల్యతతో కూడిన దేవర వారి ఉదారస్వభావము మాకు దెలియగనిభాగ్యము. స్త్రీలు యెట్టువంటి గుణములు కలవారైనను పురుషులను మన్నించవలయుననుట దేవరకు తెలియగని విషయము కాదు. మీరోర్పుటయు కేవల శోక్యమైనను దామెన్న తెలియగనివారితో గారాబముగా బ్రసంగిం చుటయు సుదేహించుచున్నారు. గాన సేవకయమునందు రాణిగారి తప్పున్నది. అయినను దేవరవారాజ్ఞాపింపినటుల చేయుమన్నది." అనిచెప్పుచున్న సఖీలమా టలను విని, దేవుడు చిఱునవ్వు నవ్వుచు "సఖూలారా, నీవు చెప్పినది సత్యము స్త్రీలు నిజముగా పురుషులను మన్నించవలసినదే. అయినను పురుషులును స్త్రీలు మన్నింపవలెను వారిని బాధింపగ చేయుటవగునా. ఎల్లప్పుడు మనస్సుచేతను, క ర్మచేతను, మాటలచేతను పురుషులు పరస్త్రీలను దమకన్న తల్లులనువలె మన్నిం చుట న్యాయమేగదా. ఇది తగునది తగదన్న యోచన చేయవాలినవా రెందఱు తాము చేసిన ఉపకీర్తికార్యము లనేదు యగ్నముతో తమ్ము దామె హత్యచేసికొ నుచున్నారు కాదా. ఎందఱు తాము చేసిన కార్యముకు బారితోషికములుగా యె తెఱగనిబాధను జచ్చునంతవరకు బొందుచున్నారు కాదా. ఈవిషయము లేవి మునకు దెలియనివి కావు. ఇంతవ ననేగదా స్త్రీలు పురుషులకంటె ఘనతను పొం దుచున్నారు. కాబట్టి నిరాటంకముగా మీపుట్టినిండ్లయందువలె రాజుగారిభవన మున్ననూటలేక నిచ్చోటనుండవచ్చును. ఇందునకేయభ్యంతరమును లేదు. మీ సఖూలాదరులైన సన్నుజూచి యీవిధముగా భయకంపిత గాత్రులగుట తగునా. ఎంతయైన నాప్రార్థనము నంగీకరించి మీమీస్థలములకూ రావచ్చునుడు. భయముచేవ ణకుచున్న మిమ్ములనుచూచి నాకు మిగుల వ్యాకులముగానున్నది," అని చెప్పిన సార్వభౌముని మాటను విని యాలక్ష్యము గటచేత దాము సార్వభౌమునకు విసా ధమును లిఖించిన వారమగుదు మని రాత్రియనేదు రాజ్యమును పాలించుటకు వడివడిగా బోవుచున్న చంద్రునివలె సఖీలాదులందఱును ప్రతిబింబితులైన నాప్యాలగు మాఖములతో బ్రకాశింపుచు దమ తమ స్థానములయందు కూర్చుండిరి. అప్పుడా జనపాలుడు వారివారికి దగినట్లు చీనిచీనాంబరములను, రత్నాభరణము లను బహుమతిజేసి కొలువుకూటమునకు బోయి మంత్రులన పరిశీలింపబడిన సమ

స్త్ర ర చకార్యములను చక్కబెట్టి గుప్తకుమునకు ఉత్తీర్ణుడైన మిక్కిలి రాఘవ
భట్టును, ముక్కోపియగు పాండవభట్టును తనసభయందే ఉన్నతోద్యోగములయం
దుంచి సఖ్యులవలన విన్నందుచేత వారినిపిలిచి తక్కినముగ్గురన్నదమ్ములను రక్షింప
చవలయునని మంత్రివరునకాజ్ఞాపించెను. ఇప్పటి రాజు హరి యను వీరేశ్వర
కును వివిధఫలహారములచే విందుచేసి వారి మంచిగుణములను కీర్తించుచు సుఖా-
యంతలమున గూర్చుండబెట్టి వారిని భద్రముగా నత్తవారింటి విడిచిరండని తన
భృత్యవర్గమునకాజ్ఞాపించెను. సఖులాదు రాగామరిత సంతోషముగ నయ్యాదు
చు బోయివచ్చెదము దయయుంచమని సెలవుపుచ్చుకొని రాజ భటులచే తమ
కత్యాదరముతో జేయబడిన సత్కారములకు సంతోషమునుపొంది రాజ్యాభివ
ముంతో చిరకాలము వర్ధిల్లునట్లు దేవుని స్తుతించుచు తమ నిలయమును జేరిరి.
అచ్చట రాజేంద్రునిచే నుత్తరవు చేయబడినట్లు రాఘవభట్టు సోమదత్తు తెరుగు
చున్న తన అన్నదమ్ములను ముగ్గురను గొలువుకూటమునకు రప్పించెను. కాని
వారేమి నేరములను చేసినారో యని లోలోన దిగులుపడుచుండెను. పాపము చి
న్నవాడైన పాండవభట్టు తనకే మాపాయమును లేకున్నను తనయన్నలకు తన
అన్నలకు దండనము కలుగునేమో యని వెక్కివెక్కి యేడ్చుచుండెను. రాఘవ
భట్టును తమ్మునిజూచి కన్నీరుబెట్టుకొనెను. తమ సహోదరుల స్థితిని గను
గొని కడమవారు ముగ్గురను యెటులే చేయుచుండిరి. కారణములేని కీడు వీరికిని
నకే కారణమైయుండునా యని సభలోనున్నవారందఱును యాలోచించుచుండిరి.
ఇంతలో రాజన్యుడు విశ్రమించి కొలువుకూటమునందు ప్రవేశించె
ను. రాజువచ్చుటతోడనే తడవుగా పాండవభట్టు తనపీఠమును విడిచి తన యొద్ద
టను వడివడిగాబోయి సాష్టాంగపడి "మహాప్రభూ. ఇప్పుడు దేవరవారికిలన
నా సహోదరులు దండింపబడుటకు సిద్ధముగానున్నారు, వారికిబదులుగా నేను
తలనైన యిచ్చుచున్నాను, దేవరవారు వారిని ధర్మార్థముగా విడచిపెట్టుదురు
గాక" అని మొఱపెట్టసాగెను. ఈవింతకేదుకనుజూచి రాజునకే యుద్వేగ
"ఓ బ్రాహ్మణోత్తముడా! ఇదియేమి, నీవేమిచెప్పుచున్నావో నేనుగ్రహింపలే
కున్నాను. వివరముగా చెప్పుము" అని సభకు వచ్చిన యిర్వురి పలుకులను విని ఆ చిన్న
కన్నీటిధారలుగా గలిగిన ముఖారవిందములతో కూర్చుండియున్న తక్కిన వారి
వురినిజూచి వారికేడ్పునకు కారణమేమని సభలోనున్నవారందఱు యడిగిరి

గాని యెవ్వరును చెప్పజాలకుండిరి. మంత్రివరుఁడును తనకీవిషయమునుగురించి గొంచెమైనను తెలియదని విన్నవించెను. అప్పుడారాజు, "బ్రాహ్మణోత్తములారా, మీకిచ్చిపట్టినదా, మీరెందుకీవిధముగా నేడ్చుచున్నారు, మిమ్ముల నెవ్వరేమన్నారో చెప్పుండి, వారలను యిప్పుడే దండించుచున్నాను." అనెను. ఈపలుకులను విని, పాదరథభట్టునకు గొంత ధైర్యముకలిగెను గాని పెదవులు చప్పరించుచు నూరకుండెను. అప్పుడు రాఘవభట్టు తనసోదరుని రప్పించుటయే కారణమని చెప్పెను. అదివిని రాజు వీరివింత చేష్టలను తలచుకొని కడుపుబ్బునట్లు నవ్వసాగెను. సభలోనున్న వారందఱును ప్రతిధ్వనికలుగునట్లు ఘొల్లుమనసాగిరి కొంతసేపైన తరువాత రాజు వారికి గల తెలివితేనితనమునకు మిక్కిలి చింతించుచు, "ఔర్యాయీ వదవులొనినమూఢులనేమనవచ్చును. దీపమున్నంతమాత్రముననంధులకు గన్నులుగానవచ్చునా? చదువుకున్నను వింతపశువులపోలికగా దిరుగుచు మానవులు లోకమునకు లేని యవమానమును దెచ్చిపెట్టుచున్నారు గదా. హా, ఏమిచేయవచ్చును, ఈశ్వరుఁడు తాముచేయుటకు నవకాశముకలిగిన గొప్పయుపకారములనన్నిటిని దమయక్కఱకు వచ్చునటుల దోపించుచున్న నపకారములుగా మార్చితమగౌరవమును చెరుపుచున్నదను లోపమునుగనిపెట్టక దానికెల్లపుడును దాసులగుటచే గదా ప్రపంచమంతటను తానేయల్లుకొని వెలుగురసు రూపమురెయుక్క ప్రకాశమును పూర్ణముగా బారదోలి తనశరీరమునందు ధరించిన నగరలో మిక్కిలి ప్రకాశముగలిగి వాసికెక్కిన యంధకారమను యంకారమును మూఢుగా దమకు బహుమతిచేసి యింతటితో జాలదని ముందు జాగ్రతకొఱకు భద్రపఱచియుంచిన యజ్ఞానత్రాటితో బంధనముచేసికొని యొకరినొకరు జూని యొకరు పండ్లికిలించినట్లు జేయుచున్న దాని మహిమను నేమని వర్ణించగలనో యెరుగజాలకున్నారు, చూచుటకు కన్నులున్నను గుడ్డివారివలె చూచుచున్నారుకదా. కాళ్ళు చేతులు గలిగియున్నను ప్రయోజనములేని మొండివానివలె నడచుచున్నారుగదా. అన్నన్నా, జ్ఞానముకలిగినవారికి యేకార్యమునుగాని కఠినముగా గనబడుచున్నదా. మంచియోచనతోకూడిన జ్ఞానముగలిగిన సాగసహోదరా ద్రగు వీరికాంతామణులే దలంచినచో మాత్రమున లోకమునకిప్పుడున్నట్టి యంధకారమును దనపేరుచెప్పుకొనుచు పారునట్లు చేయజాలుదురు. జ్ఞానములేని స్త్రీలకే యుట్టిసాహసము కలిగినయెడఁగా జ్ఞానవంతులగు లోకమును మనుష్యులకేల లేదన

పురుషులకైన మనకు ననుకూలించిన తీర్పయినది." అని యిట్లు సభలోనున్నవారికి కొంతసేపు ప్రసంగించి యానరసకవ్యంబు మదాలిభట్టుయొక్క దేవభక్తిమును దానివలన గలిగిన గృహకల్లోలమును యెఱింగియుండుటవలన, నాస్తికముతముతో నిలుచబడియున్న బ్రాహ్మణులేవురకును సుశీలయొక్క నేర్పరితనమునకు గౌరవచిహ్నముగా నైదుగ్రామములను బహుమతిచేసి, పాండవభట్టు మొదలగువారిని బిలిచి "ఓ బ్రాహ్మణోత్తములారా, ఈ గ్రామములైదును నాచేతియందు దత్తమై యివ్వబడినవి. చిరకాలమనుభవించుచు సుఖముగా కాలము గడపండి" అనిచెప్పి నాటిదినమంతటితో సభలోనున్నవారందఱకు సెలవిచ్చిపంపించెను. ఈ తీర్పును చూచినవారందఱును, "అయ్యో, మూఢులమైన మనమింతకాలము స్త్రీవిద్యాభ్యాసముకూడదని వాదించుచు తగునన్నవారిని యాక్షేపించుచుంటిమిగదా. లెక్కలేని బిరుదులమాత్రము సంపాదించుకొని ప్రతిదినము రాజదర్శనమును జేయుచున్న మనగౌరవమెక్కడ? ఇల్లుగదలకవమగలకు కీర్తిప్రతిష్ఠలను గలిగించిన బాలికామణియొక్క విద్యాప్రభావమెక్కడ? అక్కటా, విద్యాధనముయొక్క మహిమను దెలిసికొనజాలక బిరుదులనుమాత్రము లెక్కించుకొనుచు మనబ్రతుకులు, లోకమునకు భారమని యూహింపలేనియపవాదముసహితముపడి గట్టుకొని మన చిన్నిబాలికలకు గొప్పయపకారమునుచేసి మనకన్నులారఁ జేతులార పెంచిన విశ్వాసమును సంపదనట్టి వారికంఠములకు మంచియుమ్మత్రాకాయ నుకట్టితిమి. ఇంతకంటె మనమేమి యుపకారమును చేయజాలుదుము." అని యంగలార్చుచు దమ హీనస్థితి నితరులతో చెప్పుకొనజాలక తమలో దాము మాట్లాడుకొనుచు తాముచేసిన లోకాపకారమును తలచి తలచి తమ యిండ్లకు చేరిరి. ఈచిత్రమునకు మిక్కిలి మెచ్చుకొనుచు భాగ్యవంతులు పెంచుచున్న కుక్కనుగూడ గౌరవింపవలయునన్న సామెతరీతిగా సుశీలస్నేహమువలన సద్గుణములుగలిగి మిత్రవిందయు, సుశీలకు సహితముచేయుచువచ్చిన యసూయ, కలహప్రియ, క్రూర యను సీమువ్వుర యిల్లాండ్రను గాంచిన జనప్రభువుస్తో యేమని కొనియాడవగునో యని ఆ కాలమునుండి యిష్టగోష్ఠిసల్పుచుని సహాయకరులేవురును మచ్చటించుకొనుచు తమయిల్లుచేరి. కుమారి, చూడవా, మాటల్లచేత జెగడా రాజసముతమనంను నాబాలికలు తమమాటముక్తకాపాడుకొని వన్నెకెక్కినారు. కొబ్బరికనుపను ... పలుకులతో నెలప్పను యుచిత సెల

తెలియము. మనకు దేనియని ధర్మములుగాని యధర్మములుగాని యున్నవా. మన
ము పుస్తకములకెంత పూర్వులహితోపదేశములెన్ని చదువలేదు. పెద్దలవలన వి
న్నదిన లేదు. మన యనుభవముచేత నెన్ని దెలిసికొనలేదు. హితోపదేశము సుఖుల
కష్టము. శాస్త్రనతారి కొందఱిని మనకన్నులతో జూడలేము. మనశాస్త్రయుచిన వీను
ల కెవ్వరికేని హితోపదేశము చేయలేదు. ఈవిషయమును చక్కగ గ్రహింపుము. వి
శాంక యుతముల కలిమినిజాచి సంతోషింపుచు తన్నుదాను బాగదుకొనక పనులను
మాటింపక కలినవవరలము సేవింపుచు సత్యము ననుసరించి మెలగుచున్నదో అప
డుల నిహపరలోకముల బరితో నపారమైన సౌఖ్యములను బొందుటకు సందియము
లేదు సుమీ. కాబట్టి సుమతి పతివ్రత యను నామమును సార్థకపఱచుటకు బ్ర
యత్నింపుము. ఆదిసత్యమై శాశ్వతమై, నిరంజనమై నిరాకారమై గాఢాంధకార
మునకు రూపమాపుచున్నదో యట్టి వ్రతమును పూనెదుసతులే పతివ్రతలన
బడుచున్నారు. కాబట్టి మదనమంజరీ పతివ్రతామాతలకాలవల నానందపఱచుచు
సత్యమునతప్పక సకలసౌఖ్యంబుల ననుభవించుచు సౌభాగ్యలక్షణాన్వితవై వర్థి
ల్లుము. అని దీవించిన మదనమంజరి చేతులను జోడించి, తల్లీ, సత్యంబుతప్పటయు
పతివ్రతామాతలకాజ్ఞలవిడచి వారియాజ్ఞలనుల్లంఘించుటయు గలనైన దలపన
నిప్రమాణము సేయుచున్నదానను'' అని దండమిడిన కొమరితను లేవనెత్తి ముద్దిడు
కొని యనేకాభరణములను, యమూల్యాంబరములనొసగి చెలులను వెంటనంప
గా నతియుత్సాహముతో మదనమంజరి తన తల్లివద్ద సెలవుపుచ్చుకొని తండ్రివద్ద
కుబోయి వినయముతో దండమిడగా విజయసేనుడును, కొమరితను గౌగలించుకొ
ని తగిన బుద్ధులను చెప్పి తనకుదగినట్లు ఆరణమిచ్చిపంపగా మదనమోహనుం
డును సెలవుపుచ్చుకొని మదనమంజరిగూడి బంధుమిత్రసుభటపరివారము వెం
టరాగా తన నగరమునుచేరెను. అప్పుడు కృపావల్లి మదనమంజరిని కౌగలించు
కొని "తల్లీ, యీభాగ్యము నీవిసుమీ. నీవు కోడలవౌటచేత మావంశమంతయు
పావనమైనది" అని కీర్తించి సుగుణాన్వితయై శ్రీదేవివలె ప్రకాశించుచున్న కో
డలి నతిప్రీతితో గాపాడుచుండగా మదనమంజరియు దలిదండ్రుల యాజ్ఞలను
మీఱక పతినత్తమామలను సేవింపుచు సర్వేశ్వరుని సర్వకాల సర్వావస్థలయం
దును యంతరంగమున నిలిపి యారాధించుచు సదానందదాయురాలై కాపురము
సేయుచుండెను.

మదనమోహనుని పట్టాభిషేకము.

ఈప్రకారముగా వివాహముచేసిన కొన్నినాళ్లకు ప్రాణనాథుడు శ్రీధర్మమో హనసార్వభౌముడు విజయసేనునితో ప్రతిజ్ఞచేసినప్రకారము కొమరునకు పట్టము నుగట్టనిశ్చయించుకొని యందుకొలువుండి సంతోషాతిశయముచేత కన్నీటిధారలు గారుచుండగా, మంత్రిపురోహితులు నతియుత్సాహముతో హెచ్చరింపుచుండగా మదనమోహనుని నాస్థానమంటపమునకు రావించి, "ప్రియకుమారకా, నేనిప్పుడు చెప్పఁబోవుచున్నవిషయములను జ్ఞాపకముంచుకొనుము. లోకము సృష్టింపఁబడినది మొదలు కేవలశ్రేష్ఠపద్ధతియుండుటచేత బహుకాలమున జనులు తమ తమ నియమముల నుల్లంఘించుకొనుచు రాత్రులయందు మనుచుచున్నారనుట మఱికగాక లోకమునకు దెలిసినవిషయమేగదా. అట్టినియమములయాకాంక్షయే యుద్యోగమనఁబడుచున్నది. ఉద్యోగమనునది యనేకాముసుకనబడుచు చిహ్నముగలపనిమాత్రముగాక తక్కినపనులన్నిటికిని వ్యవహరింపఁబడుచున్నది సుమీ. ఎందుచేతననగా, రాజ్యము నేలు రాజును, వీథులనూడ్చు చండాలుడును యుద్యోగులనే యనఁబడుచున్నారు. అయినను తమకు నిర్ణయింపఁబడినకార్యము లోకులచేతఁ బిలుగుటవలన, చక్రవర్తియనియు, గూలివాడనియు, సేవకుడనియు మొదలైన వివిధనామముల ననుసరించి తమ తమ తారతమ్యములకు దగినట్లు మెలగుచున్నారు. అట్టియుద్యోగము, రాగాదిగుణములనువిడని చంచలస్వభావముతోగూడిన మనుజులవిచారణమునకు లోబడక, పారమార్థికచింతగలిగి, ప్రయోజనాప్రయోజనములను లక్ష్యపఱచి, సర్వజనసమ్మతమైన న్యాయమార్గము ననుసరించి సదా పరమాత్మ నాలోచించుచుండుట పురుషలక్షణమనియు, సృష్టియందలి జంతుజాలములకంటె ఘనతనుబొందిన మానవరూపమును సనవతరించి పరోపకారార్థమైన శరీరమును మనుజునకు ముఖ్యముగా భూతములను [illegible] స్త్రీలలోగూర్చి పురుషలక్షణములను సమకూర్చింపబడిన ప్రకృతికార్యములను ప్రత్యక్షముగా నిరూపించి విశేషహితమే ప్రధానోద్దేశముగా నంగీకరించి సర్వజనములచే సాధింపబడుచుండుట సకలజనసమ్మతమై యొప్పుచున్నది. ఈరెండువిధములయిన గుణములలో స్త్రీలోలత్వమను గుణము ప్రధానించు ప్రధానకార్యములలో మొదటిదిగాను [illegible]యున్నది. కొందరు స్త్రీలోలత్వముగూడ పురుషలక్షణసంబంధమైనకార్యమనియు, స్త్రీలోలత్వమే సౌఖ్యమును లోకమునకుపకారముసేయుచున్నదనియు వాదించుచున్నారు కాని యది న్యాయమును

పరిశీలించిచూచినపక్షమున నదియొక యసత్యమని యాతఁడు పలుకవచ్చును.
ఎందుచేతననగా, కాకులను పిల్లులను కుళ్ళిన పదార్థములను దిని మనకెంతోయు
పకారమును చేయుచున్నప్పటికిని మనము కుక్కలతో నునిచికొని పదార్థముల నక్క
ఱరొస్తకొనిపోవునో యను భయముచేత వానిని మన యింటికేరనీయక తరుముచు
న్నాము గాని మన కుపకారమును చేయుచున్నవని కలకాలము నుంచుచున్నామా. ఈ
విధముగా మన ప్రాణమానములనుసహితము లెక్కింపక మనను వలచిన స్త్రీలను
వారియుపకారార్థమని రక్షించుచున్నను యవిచారులచే మహామాయావిపాపరు
త్తై మనకన్నుల నన్నుగొట్టి మన ద్రవ్యములేక నమితశ్రీ భ్యాకులుత్తైన కటువుతో
సంహరించుచు మనలనుచూచినతోడనే కాకులనుజనముతఱిమినట్లు మన ను దరు
ముచున్నారు. అయినను మనము శ్రీమబంధమునకు సహించి వారలను జేరబో
యి నిందలచే ద్వేషించుచున్నారు. అదియు సహించిన మన సర్వస్వమును
దెలుసుకొని మూటలుజేరిచ్చి వదాతురమంత్రములను జేయించుచున్నారు. ●
మైఱు మన పురుషలక్షణముల గతి లెట్టియవస్థ ననుభవించియుండునో స్వాను
భవముచేతగాని యిట్టివని వర్ణించుటకు సాధ్యమగుచున్నదా. కాబట్టి నీప్రవ
ర్తనములన్నియు బరిశుద్ధముగలిగినవిగా నుండనిమ్ము. మనము నలిగాదు చెడుత
లంపుల ననుభవమునకు రానీక కలిగినవి గలిగినట్లే నశింపజేయుట నత్యావశ్యక
మని స్థిరముగా నమ్ముము. మన చెడుతలంపు లోకరెని జెఱచుటయే గాక మన
లనుగూడ నాయవస్థ కెరజేసి మన సత్ప్రవర్తనలను బాడుచేయుచున్నవి.
కాబట్టి యొకరెని బాధించునవియైన నాకార్యములు సక్రమైన గాను. క్రమమై
నవిగా నుండనిమ్ము. మనోవాక్కాయకర్మములను శోధించకుము. నిన్నిప్పుడు రా
జ్యాభిషిక్తునిగా జేయవలచుచున్నాను. కాబట్టి నీప్రవర్తనము లోకులకు యోగ్య
మైనవిగా నుండనిమ్ము. సార్వభౌముడవను గర్వముకలిగినప్పుడే రాజ్యమును శ
త్రువులపాలుచేసికొనుచున్నారు సుమీ. దేవుడొకడున్నాడనియు, సమస్తచేత
నాచేతనములను నాయనరూపమునియు, సర్వవిషయములను నాతనికర్పింపవలయు
ననియు, ఆతను నిరాకార నిరంజనుడనియు ఆదిమధ్యాంతరహితుడనియు, మనమే
లుకొనుటకు ఆత్మను, శరీరమును మనకు వలయు బదార్థములను గలుగజేసెననియు
నమ్ముము, ఆయన మనలను తలిదండ్రులకంటె ప్రేమించుచున్నాడు కాబట్టి సర్వ
కాల సర్వావస్థయందు నాయనను బూజించుము. నీక సాధ్యమగునంతవఱకు ప్రతి

శివస్మరణము పుష్కలముగాను క్రమముగానుంచుము. క్రమానుసారకమైన కట్టుకలం పటన సమస్తకార్యములు నీ జేరుచున్నవి. దుర్మార్గులతోడి సహవాసమును భ్రష్టముగా మానుకొనుము, దుర్మార్గపు విషయములను గల్పించి దలపెట్టకుము. ప్రాణముగలజంతువులను హింసింపకుము. నీ తలిదండ్రులను, గురువులను, నీకంటె పెద్దలను, పండితులను, సదా భగవన్నామపరాయణులైనట్టియు, నిర్మలచిత్తముతోగూడిన భక్తిజ్ఞానవైరాగ్యములు గలిగినట్టియునైన సాధుజనులను సదా సన్మానింపుము. అంవఱియుడలను కృతజ్ఞతచే కనబఱచుచుండుము. పరధనాపహరణము పాపకార్యములలో మొదటిదిగా నెన్నుము, దేవుడొకడు నీకార్యములను జూచుచుండునని నమ్ముము. కాలమును వృథాగా గడపకుము. కాలముకంటె విలువగలపదార్థమీ ప్రపంచమున లేదు సుమీ. మఱియు నీదినకృత్యములన్నియును క్రమముగా నెరవేర్చుటయం దెప్పుడుగాని వెనుకదీయకుము. ఎల్లప్పుడును సత్యము ననుసరింపుము. నిరుపేదల ననాదరణసేయకుము. ఉదారత్వముగలిగి గర్వములేనివాడవై యుండుము. నీవు ఎవరినిగాని ప్రేమింప శక్యముకానియెడల వారి విషయమైగాని యసూయతను కనబఱచకుము. మనసునందైన నసూయతపడకుము. నిన్ను నీవు ప్రేమించుకొనునట్లు నీతోడివారలను ప్రేమించుము. అనుగతములైన కార్యములు సంభవించినవారిగుఱించి సంతోషము బొందకుము. కపటములేక పవిత్రుడవైయుండి సర్వేశ్వరుని బూజింపుము. ఆయన నిన్ను దప్పకమ చిగిలిని బోధించును. మఱియు, సింహాసనమనుష్ఠించినది మొదలు రాజ్యపాలనమును గూర్చిన ముఖ్యవిషయములయందు నీబుద్ధినుపయోగింపుచు జాగ్రతగనుండుము. నీ ప్రకాశమును మఱుగుపఱచునట్టి యుపదేశముగాని కార్యములను జేయుటకు నంగీకరింపకుము. నీకార్యములయందు సత్యాశగలిగినట్టియు, నీచతలంపును గలిగినట్టియు, నసత్యమే వ్రతముగాగలిగినట్టియు హీనులను జేరనివ్వకుము, మఱియు, నీకార్యనిర్వాహకత్వమున బాలుగొననీకుము. నీకామక్రోధాదిగుణములు న్యాయము ననుసరించినవైయుండనిమ్ము. ఆయినను గోపమునకు నెప్పుడు నెడమివ్వకుము, సాధారణముగా కోపము వలన సర్వజనులును హానిబొందుచున్నారు. కాబట్టి రాజుయం దది యంతమునకు దిక్కినతె ప్రాణహానిని గలిగింపుచున్నదనుటకు సందేహములేదు. మఱియును గోపమున మూఢుడును, మోహమున మానవుడును జెడి కొండ కెక్కినవానిగాను క్రిందికి దొర్లియుచున్నది.

ప్రాప్తము కాజాలిన రోగములును కోపము గలుగుటచేతనే సంభవించుచున్నవి, కాబట్టి కోపముత్పన్నమయ్యెడు పనులను పెట్టుకొనకుము. అయినను గోపము ను మానకుము. మనము దినాడు పదార్థము లధికములైనను, గొంచెమైనను జఠరాగ్నికి భంగము కలిగించునట్టుల గోపమున్నను, లేకున్నను మనకు గష్టమే కలుగుచున్నది. కాబట్టి సమయమునకు దగినట్లు వ్యవహరించుట సర్వోత్కృష్టమైనది గావలెంది ఏకార్యములను చక్కబెట్టుకొనుము. సోమరితనము దరిద్రమునకు మూలమని తెలిసికొనుము, సింహాసన మనుష్ఠించి రాజ్యపాలనము నుజేయుచున్న రాజులను, తమను గొల్చుచున్న ప్రజలును ధనముకొఱకే యితరేతర కోపము విరోధములను బొందుచున్నారు, కాబట్టి నయమునను, భయమునను సంపాదించిన ధనము నష్టమగుటకు వీడనియ్యక వలసిన కలిగిన మితవ్యయము సేయుము. తేనెగలచోట్ల నీగలు చేసినట్లు దట్టికలిగినచోట సంపదలను బిడుకుటమనియు, పాటుకులమనియు, బండితుడమనియు, దీను మనియు మొదలగు ననేకనామములను పెట్టుకొని కపటచిత్తులై వర్తించుచు బొక్కసమును పాడుచేయుటకే ప్రయత్నించుచున్నారు. కాబట్టి వారియొక్క కపటములకు నుప్పొంగి బొక్కసము పాడుజేసిన పిదప పశ్చాత్తాపమును బొందుచున్నావు. బొక్కసము పాడుకాగానే మనుపత్రి ప్రాంతపాలకులే శత్రువులై నిన్ను రాజ్యమునుండి దొలగించుటకు బ్రయత్నించుచున్నారు. ఇంతేగాక ధనీభావమున కష్టములేగలుగునని బోధించుచున్నవారు సహితము ధనమునువిడువజాలకున్నారు కాబట్టి జాగ్రతగలిగి మసలుట నీవిషయమునకు ముఖ్యకర్తవ్యమని నమ్ముము. నిన్ను యాచించినవారలకు నీవుయాచించిన నీయందు రమంతమైన విశ్వాసముంచక చేత నాక్కకాసైనను లేదని మొగములు ముడుచుకొనుచున్నారు. చేతరెండుకాసులున్నప్పుడు గలిగియున్న మనధైర్యము తయు నాలుగుకాసులుచెల్లగానే మనమెంతనిపుణత గలిగినవారమైనను మందమతె మూఢమనగుచున్నది, కాబట్టి నీవెప్పుడు తయు, జూదమాడుటయునును, మద్యపానములయందును, శృంగారవిలాసములయందును వ్యయమగునవి గాక సద్వినియోగములకే నుపయోగించుననిర్ణయించునటులేర్పఱచుకొనుము. మఱియును సాకారాంశనమును గలిగియుండుకేని మంచికార్యములను జేయుటయందే నీమనస్సెల్లప్పుడును బ్రోత్సాహపఱచుచుండును సుమీ. నీవు దైవభక్తిగలిగినవాడవైన నీవలె నీరాజ్యమునందుండువారందఱు ననుసరింతురనుటకు సందియములేదు. నీ

నమ్మకమైనవారై యుండఁగను బ్రవర్తకులగువారుగాను, విశ్వాసముగలవారుగాను నుండునట్లుపదేశింపవలెను. మఱియు విశ్వాసఘాతకులను, చోరులను, దుర్మార్గులను, వ్యభిచారులను మొదలగునీచులను శిక్షింపక విడువకుము. వారి స్వరూపములను దెలిసికొనుచుండుము. రాజ్యతంత్రములను నెఱవేర్పుటయందెప్పుడును యోగ్యశక్తిని గలిగియుండుము. నీతప్పిదములను మంత్రులు మొదలగువారియందు విధించి వారిని నిందింపకుము. ఒకని మంచినడత నితరులకు మంచిబుద్ధిని గఱపుచున్నది. కరణమునకు దగినట్లు కాపులున్నరీతి దేశమును బాలించు ప్రభువు ననుసరించి ప్రజలును మెలగుచుందురు. నీతీర్పువలననేనియు తత్వములను మన్నించునట్లు చేయుము. నీప్రదేశమునందుండువారందఱును మంచిబుద్ధిగలవారుగాను, మతాభిమానులుగాను నుండునట్లు జూడుము నీన్యాయపరిపాలనమువలన లోకమునకు బ్రకాశము కలిగి నీయధీనమున నుండువారందఱును సంతోషమున నోలలాడవలెను. రాజ్యకీయమైనగాని, స్వకీయమైనగాని పనులయందు నీనడత యగౌరవమును బొందునట్టుల బ్రవర్తింపకుము. సందేహయుక్తమైనట్టియు, భయమును గలుగజేయునట్టియు నైన యాలోచనలవలన ప్రతిదినమును యేర్పాటుచేయునుకేని నీవు సత్ప్రవర్తనగలవాడవేగాక నీయాజ్ఞలను సమస్తజనులు మన్నించునట్లు యనుకూలమగును. సాహసవంతులను, పండితులను, మఱి మంచివారలను సత్పురుషులను బొందింపకుము. నీపాలనమును, నీనడతలను ప్రేమించునట్లు నీయాదరణలవలన వారిని సంతోషింపజేయుము. నేరముగలిగినట్టియు, హానికరములైనట్టియు, నింద్యములైనట్టియు నీన్నతప్పిదములను జేసిన ఘనులను కఠినశిక్షలపాలుసేయుము. వారిదోషముల విచారణను విడచిపెట్టకుము. కొంచెము సమయము గలిగిన నల్పమతులు గొప్పతప్పిదములను జేయ నెంచుచున్నారు. ఇప్పుడు రాష్ట్రమును న్యాయపాలనము ననుసరించి వృద్ధిబొందింప మిగులకష్టమగుచున్నది. త్రాగుబోతువానికి రూకలను బహుమతిజేసిన నమితముగ త్రావి తన యజమానుని పేరు చెఱచునట్లు బుద్ధిమాలినవారలను, గొప్పస్థానమున కధికారులనుగా జేసిన పక్షమందు దమ మునుపటి యునికిని మఱచి హానిచేయదలంచుచున్నారు. అదియునుగాక వారినడతలు దక్కిన పెద్దలకు నసహ్యమును బుట్టించుచున్నవి. మఱియు నీయేర్పాటులను యావశ్యకమని తోచునప్పుడుగాని అసందర్భములైనప్పుడుగాని తప్పకమార్పకుము. ఆరంభశూరత్వము వలె నీపట్టుదలను దగ్గింపకుము. పిరికితనముకంటె మూర్ఖమైన

పట్టుదలయు మంచిది. ఏలనన్నగా పట్టుదలవలన క్రియయును, తితిక్షవలన హానియు గలుగుచున్నది. ఇది నిజము సుమీ. మఱియు నింకొక్క విషయమును చెప్పుచున్నాను వినుము. అసంగతమైన కోరికలను కోరకుము, తుచ్ఛసుఖములనిచ్చు యాశలను విడువుము. కోరికలవలనను మితిలేని యాశలవలనను హృదయానందము నశించి మంచికార్యముల ప్రోత్సాహమునకు లోపమును గలిగించుచున్నది. ఏసమయమునందైనను యెటువంటివారలతోనైనను వైరమును బూనకుము. నీయందు వైరమును బూనినవారిని విడువకుము. అయినను న్యాయమార్గమున బ్రవర్తింపుము. వైరులని యన్యాయమునకు లోబడి పట్టణములు పాడుచేసి, స్త్రీలను, వృద్ధులను, బాలురను చెరగొనకుము. మఱియు వేదనారూపమైన హింసలగలిగించునటుల బాధింపకుము. శత్రుశేషమును, యగ్నిశేషమును, ఋణశేషమును హానికరములైనవని యెఱుగుము. శరణుచొచ్చిన వారినొకకంటఁబాచుచు జాగ్రతగలిగి మసలుచుండుము. నీతలంపునకు దగిన కార్యములె దొడ్డవని యెంచక బహిరంగముగ నీకంటె యోచనాపరులగు మంత్రులు మొదలగువారలకు దెలిపి వారి యభిప్రాయములనుగొని నీయోచనలకు ననుకూలించునటుల గార్యములు నిర్వహింపుము. మఱియు, నీమదిని యోచింపక వారిదలపులె సరియని త్వరపడకుము. వారి తలంపులు నీకు సహింపకున్నను కోపింపక తదనుకూలమైన సమ్మతులు వారలకు నెఱుకసేయుము. మంచిచెడుగులు మనస్సువల్లనే గలుగుచుండుటచేత మనోచాంచల్యము ననుసరించిన సర్వప్రాణులును దుర్బలులై లేని సంకటము ను బొంది హీనగతులకు పాత్రులగుట గలుగుచున్నది. కాబట్టి నీ శక్తికి మించిన విపరీతకార్యములు చేకూఱినను మనోచంచలత్వమునకు లోబడక నిశ్చితాభిప్రాయమును గలిగి, ఏకపత్నీవ్రతుడవై సత్యమును విడువక సర్వకార్యములను సర్వేశ్వరనికర్పించుచు రాజనీతిగలిగి రమ్యముగ రాజ్యతంత్రముల నెఱపుము" అని యుపదేశించిన మదనమోహనుండు, చేతులను జోడించి, "జనకా, రాజ్యమనునది యొకతంత్రముగాను, దానిపాలనముగూడ తంత్రముగాను యుండుటచేత తంత్రమునకు బ్రతితంత్రము పన్నునటుల దక్షునని యుపకరింపవని దోచుచున్నది. ఎవనిశరీరమును జీల్చిచూచినను రక్తమాంసములే గన్పించుటచేత మనకందఱకు దైవకల్పితములైన యవస్థలన్నియు నొక్కటియని దెలిసికొనుచున్నాను. నేను కనినిశ్చయించి యిట్లు ప్రకాశించుచున్నానో, అందువలన దానినిధరించి ప్రకా

చింపుచున్నారు. కాబట్టి యిట్లుండగా నిష్ఠానవాదులను గర్వించుచు నీ, నాదనియు, స్నేహమనియు, సుఖమనియు, దుఃఖమనియు, కలిమిలేములనియు, నాది నీ దనియు నన్ను నవస్థలను బొందుట ననావసరమని తోచుచున్నది. కాని కొటుల నేది సంబంధింపుచున్నదో యటులనది సంబంధింపక తప్పదు. ఒకడు నన్ను జూచి దండము పెట్టుచున్నాడు, నేనును దండము పెట్టుచున్నాను, నన్ను గొట్టుచున్నాడు, నేనును గొట్టుచున్నాను, అయినను నే వానిని గొట్టినానా, ఎవనికి దండము పెట్టినానో గనుగొనుట నత్యావశ్యకము. మఱియు కొట్టబోవు వానిని చూచి పాఱిపోవుచున్నాను, నవ్వువాని దగ్గఱకు బోవుచున్నాను. మఱియు నేడ్చునప్పుడు కంటినుండి నీళ్ళు గార్చుచున్నాను, నవ్వునపుడు పండ్లిగిలించుచున్నాను. దీనిని బట్టి చూడగా నాకు నాత్మాభిమానము గాక దేహాభిమానమును గలదని తోచుచున్నది. ఈ ప్రకారముగానే దేహమును ప్రాణమును గలవారి కెల్లరికిని నిది సహజము కాబట్టి నాకుఁ గలిగిన యవస్థలె యితరులకును గలుగుననుట స్పష్టమగుచున్నది. నేను తెలివిగలవాడనగుదునేని యందరి ప్రాణములును దేహములును యవస్థలును నా ప్రాణమువలెను నా దేహమువలెను నేను పొందెడు యవస్థలవలెను దలఁచుచున్నాను. నేను తెలివిలేనివాడనగుదునేని సర్వము నాదియని సమస్తాధికారములు నావియనియు నేనే గొప్పవాడననియు దక్కిన వారలు హీనులనియు దలంచుచున్నాను. అయిన నిందుశ్రేష్ఠమైనమతము నవలంబించి సమస్తప్రాణులను సమానులనెంచుకొని యందఱును సౌఖ్యముగానుండిన నాకు సౌఖ్యము గలుగుచున్నది. అందఱును దుఃఖించిన నాకు దుఃఖమే గలుగుచున్నది. దుఃఖకారణములను గల్పించుకొని దుఃఖించుటయు, సౌఖ్యమైన కార్యములవలన సంతోషించుటయు నా భగవంతుని విలాసరూపముగా నుండుటచేత మనమున నదియిదియని భేదబుద్ధి నవలంబింపక మీయాజ్ఞల నొక్క ఘడియయైన దప్పి వర్తించుటకు సాధనమయ్యెకుండుటకై భగవంతుని సదా స్తోత్రము చేయుచున్నాను" అని విన్నవించిన కామరుని వాక్కులకు నందఱును సమ్మతించి కీర్తించుచుండిరి. అప్పుడు సుధర్మమోహనసామ్రాజ్యభోగముల యానందసాగరమున మునిగి "కుమారకా, నీకు సర్వైశ్వర్యములబ్బునుగాక. సర్వేశ్వరుని లీలయని దలంచుచు, దాను చేసిన, చేయుచున్న, చేయబోవుచున్న కార్యములన్నియు నాతని కర్పించి యెవ్వఁడు మెలఁగు

చుండునో నా ఇహపరముల దప్పక సుఖములను బొందుటకు సందియము లేదు." అని చెప్పి మంత్రిని బిలిచి పట్టాభిషేకమును జేయుటకు సర్వమును సిద్ధముచేయింపుమని యాజ్ఞాపించిన మంత్రివరుడు సతివినయముతో చేతులను జోడించుకొని "సార్వభౌమా పరాకు, దాసుని మనవి చిత్తగింపుండి. రాజేంద్రా, దేవరవారి కొమరునకు బట్టమును గట్టునప్పుడు నాకొమరుడైన సుమతిని మదనమోహన భూపాలునికి దాసునిగా నర్పించి మంత్రిత్వ మొసంగి దాసుని రక్షింప వేడుచున్నాను." అని చెప్పగా విని "సుబుద్ధీ, నీమాటలను వినుటచేత నేను మిక్కిలి విచారించుచున్నాను; నీ నిశ్చయముచేత మదనమోహనునకు బట్టమును గట్టుటకు నిశ్చయించుకున్నాను. ఇప్పటి సంగతి నాలోచించి చూడగా మనము తేనిగా జేయదలచుకొన్న మదనమోహనుడు బాలుడుగా నున్నాడు, సుమతియును బాలుడే, కాబట్టి వీరిరువురును గూడి రాజ్యమును పాడుచేయుదురేమో యన్న భయము గలుగుచున్నది." ఈమాటలను విని సుబుద్ధి "రాజేంద్రా మదనమోహనునకు బట్టమును గట్టినను దేవరవారు రాజ్యమును విడువరు. సుమతికి మంత్రిత్వ మొసగినను నేనెచ్చటికి బోవుచున్నాను చిన్నతనమునుండి పనుల నభ్యసించుకొనినగాని పెద్దతనమున నది కష్టము గలిగించునన్నమాట దేవరలెఱుగనివిషయము కాదు. దాసులందఱును గూడి దేవరవారి నాశ్రయించుకొని యిచ్చట నే యుండుటచేత మదనమోహనుని రాజ్య పరిపాలనమునందును, సుమతి మంత్రిత్వమునందును, యేవిధమైన నసందర్భకార్యములు గలుగకుండునట్లు మనమెప్పుడును గనిపెట్టుచుండుటచేత దాసుని మనవి నంగీకరించి కాపాడుదురు గాక." అని విన్నవించిన మాటను సుధర్మ మోహనసార్వభౌముడు విని "మంత్రిపుంగవా, నీ పలుకుల నంగీకరించుటకు సందియము లేదుగాని నీవచనమువాత్రము తప్పకుము." అని చెప్పిన మంత్రివరుడు సత్యము, సత్యమని చేలుమోడ్చెను. తరువాత రాజానుమతిని చేత దేశ దేశములను చాటింపించి పట్టణమును శృంగారించి విజయసేనన కీవిషయమును తెలియజేయగా నాతడు సంతోషాతిశయముచేత విజయము చేసెను. మఱియు నీమహోత్సవమును చూచుటకు గిడము, బంధు, మిత్ర, పురోహిత సామంత రాజులును నిండుకొనిరి. దేవనుందుభులు మొరసినటుల నృత్తగీతవాద్యములు ఘోషముగ చెలంగుచుండెను. ఆసమయమునందు సింహాసనము నలంకరించి సుముహూర్తమున మఱనమ్ముంజరి మదనమోహ

నులకు బట్టముగట్టిరి. అప్పు డాకాశవీధినుండి పుష్పవానకురిసినట్లు సుజనావని హస్తములనుండి కుసుమములు ఝల్లుఝల్లుమని వ్రాలెను. మధ్యాహ్నభాస్కరుని తె గర్పూరహారతులు వెలింగెను. భూసురాశీర్వాదములు జయజయశబ్దములతో నిండుకొన్ని, ప్రతిధ్వనులీయసాగెను, ఈప్రకారముగా సుధర్మ మోహన సార్వభౌముడు విజయసేనుడును దక్కినవారలను గీర్తించుచుండగా మదనమోహనునకు రాజ్యాధికారమును, సమతిక్షేమంత్రిత్వము నొసగి హిత పురోహిత బాంధవ సామంతరాజులు మొదలగువారికెల్ల నమిత కట్నములిచ్చి తమ తమ పురముల కనిపి విజయసేనుండును దానును దమ దమ చేడియలనుగూడి మదనమంజరియు మదనమోహనుడును వెంటరాగ మంత్రిపుంగవుని గీర్తింపుచు దమ తమ నగరములుసొచ్చి సుఖముగా కాలమును గడపుచుండిరి.

మదనమోహనవిలాసము

సంపూర్ణము

జయశంకర్ అండ్ కో—విశాఖపట్టణము.

ఆర్యులారా,

జయశంకర్ అండు కంపెనీని నా మామగారైన ఉప్పల శ్రీ॥ శే॥ వీరన్న శ్రేష్ఠిగారు 1906వ సంవత్సరమునుండి 1940వ సంవత్సరం వరకు మదరానులో నడిపించిరి. అటుపిమ్మట నా భర్తగారగు ఉప్పల శ్రీ॥ శే॥ ఎతిరాజుగుప్తగారు బెజవాడలో యింతవరకు జరిపి యిటీవల కాలము చేసి నందున పరిస్తితుల ననుసరించి జయశంకర్ అండ్ కంపెనీని యీ క్రింది చిరునామాకు మార్చ బడినది ఈకంపెనీలో సరసమైన వెలలకు దొరకు అమూల్యమైన ఎన్నో గ్రంథములను యీక్రింద చెప్పబడినవి యు యింకాయితరములైన ఉపయోగకరమైన పుస్తకములు అనేకము లు గలవు. దయచేసి కోరువారు యీక్రింది చిరునామావద్ద తెలుసు కొనవచ్చును.

పురాణములు :— ఆగ్నేయపురాణము, కల్కిపురాణము, బాలరామాయణములు, మత్స్యపురాణము, యింకా ఇతరములు.

వైదిక గ్రంథములు—: ఆబ్ధిక మంత్రములు, 360 వ్రతములు, ఋగ్వేద సంధ్యావందనములు, నిత్యకర్మాష్టకము, యాజ్ఞాప ప్రయోగ చింతామణి, రుద్రనమకచమకము, సూర్యనమస్కారము యి॥.

ధర్మశాస్త్రములు:— నిర్ణయసింధు, త్రివర్గప్రదీపిక, శాంతికమలాకరము ఇంకా ఇతరములు.

స్తోత్రములు:— కృష్ణలీలాతరంగణి, కృష్ణకర్ణామృతము, దేవీస్తోత్రకదంబము, తిరువాయిమొళి, ధ్యానామృతము, నీతి శాస్త్రము, ముముక్షుపడి, రామ కర్ణామృతము ఇంకా యితరములు.

సహస్ర నామములు:— అష్టోత్తర శతసహస్ర నామ కదంబము, అన్నపూర్ణ, ఆంజనేయ, రామ, లక్ష్మి, లలితా వగైరా.

దండకములు:- దండకత్రయము, రామ, కృష్ణ, శివ వ॥

నక్షత్రమాలికలు:— నైషధ నక్షత్రమాలిక, జ్ఞాన ప్రసూనాంబ వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్. జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు; బురుపేట, విశాఖపట్నం.